# ఆలయ పునర్నిర్మాణం కోసం భారీ విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లి గల దూడల మల్లిఖార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణం అభివృద్ధిలో భాగంగా శుక్రవారం ఆలయ అభి వృద్ధి కమిటీకి అనంతారం, అశాల పల్లికి చెందిన ఒగ్గు పూజా రులు గుంటి రమేష్, దేవేందర్ గుంటి సాంబయ్య, బెల్లం కుమార స్వామి, మొగుళ్ల వెంక టయ్య, బొల్లబోయిన స్వామి, కొమురయ్య, బొల్లబోయిన కిరణ్, బొల్లబోయిన చిన్నస్వామి, బోల్లబోయిన బక్క ఎల్లయ్య తదితరులు ఆలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం రూ.400116లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం మార్చి 1, 2025


# నగరంలో నాయీబ్రాహ్మణుల ఆందోళన

నవతెలంగాణ-వరంగల్



గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణులు పోచం మైదాన్ 80 ఫీట్ రోడ్‌లో ఇతర సామాజిక వర్గానికి (మైనార్టీ) చెందిన వ్యక్తులు సెలూన్ షాపు నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుసుకున్న నగర నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. జీవనోపాధి అయిన కులవృత్తిని ఇతర సామాజిక వర్గానికి చెందినవారు చేయొద్దని హెచ్చరించి,ఆ షాపు యజమానిని, షాపు నిర్వహించే నిర్వాహకుడు సాబీర్ చేత అందరి సమక్షంలో షాపు నిలిపి వేస్తున్నానని ప్రమాణం చేయించినట్టు తెలిపారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు రాజేందర్, దశరథం, సతీష్ కుమార్, మధుసూదన్, సందేటి వేణు, నాగరాజు, కర్ణాకర్ తదితరులు పాల్గొ న్నారు.

# 'ఉపాధి' పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ఉపాధి హామీ పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి మండలం చాపలబండ గ్రామంలో అధికారులతో కలిసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధిహామీ కూలీలలతో మమేకమై ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు.కర్ణాలకుంటలో చేపడు తున్న ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్న ఫిష్‌పాండ్ తవ్వకాల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధిహామీ కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. తాగు నీటికి ఇబ్బంది ఉందనీ బావులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు కలెక్టర్ దీష్టికి తీసుకురాగా, ప్రస్తుతం ఉన్న బావులను పూడికతీత పనులు చేయించాలని డీఆర్‌డీఓను, బావులు లేని ప్రాంతంలో తాగునీటి బావులను అద్దెకు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. వ్యవసాయ సేద్యానికి భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని నేల రకాన్ని బట్టి రకరకాల పంటలు వేయాలని కలెక్టర్ సూచించారు. ఉత్సాహం కలిగిన రైతులు వారికి అవగాహన ఉన్న పంటలు,పాడి,ఫిష్ ఫ్యాండ్ తదితర జీవనోపాధి కై ఉపాధి అవకాశాలు



ప్రభుత్వం కల్పిస్తుందని ఆయా శాఖల సంబంధిత అధికారులతో క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించినట్లు అయితే ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం చాపల బండతండాలో ఈజీఎస్ పథకం క్రింద నాగపురి రాజేందర్ అనే రైతు ఎకరం భూమిలో వేసిన డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించి, సాగు విధానాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో మరింతగా ముందుకెళ్లాలని రైతుకు సూచించారు. ఉపాధి పనులలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఒ కౌశల్యా దేవి, జడ్ పీసీఈఓ రాం రెడ్డి, ఎంపీడీవో అరుంధతీ తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఏయిర్ ఫోర్ట్‌కు కేంద్ర ప్రభుత్వం.. గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్రంలో మరో ఎయిర్పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వరంగల్‌లో మామూనూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎయిర్ పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లు విడుదల చేసింది. ఇప్పటికే 696 ఎకరాల భూసేకరణ పూర్తవ్వగా మరో 253ఎకరాలు సేకరించాల్సి ఉంది. కేంద్రం తాజా ఉత్తర్వులతో నిర్మాణ పనులు ముమ్మరం కానున్నాయి. మామునూర్ ఏయిర్ ఫోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఉమ్మడి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న ఏయిర్‌ఫోర్ట్‌కు ఎట్టకేలకు అనుమతి రావడం ద్వారా వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### వరంగల్‌వాసుల దశాబ్దకాల కోరిక నేరవేరింది



వరంగల్ జిల్లాలోని మాము నూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా వాసు లకు దశాబ్దకాల కోరిక నేర వేరింది. ఇది సీఎం రేవంత్‌రెడ్డి, ఉన్న తాధి కారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వరం గల్ జిల్లా ప్రజల అదృష్టం. వరంగల్ జిల్లా వాసులు గాల్లో తేలే వార్త ఇదిది. ఓరుగల్లు వాసులు ఎళ్ల తరబడి ఎదురు చూస్తున్న కలను నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేయడం వల్లే మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

### సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఎయిర్‌పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్



వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వల్ల వరంగల్ ప్రజల ఏళ్ల కల నెరవేరనుంది. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆనందంగా ఉంది.ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేశాం. పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్‌వోసీ అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి ఎన్‌వోసీ ఇచ్చేలా కృషి చేసింది. ఇప్పటికే ఎయిర్ పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లు విడుదల చేసింది. భూ సేకరణ పనులు పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

# రూ. 25.41కోట్లతో వరంగల్ రైల్వేస్టేషన్ పునరావృద్ధి

- అమత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా పనులు
- రోజుకు 31,887 మంది ప్రయాణికుల రాకపోకలు
- స్టేషన్ నిర్మాణం.. కాకతీయుల వాస్తు శిల్పం నుండి ప్రేరణ
- రవాణా వ్యవస్థలో కీలక పాత్ర



నవతెలంగాణ-కాశిబుగ్గ

భారతదేశం అంతట రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమత్ భారత్ స్టేషన్ పథకం (ఏబిఎస్ఎస్) కింద పునరావద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వేస్టేషన్లో వరంగల్ రైల్వే స్టేషన్ ఒకటి. వరంగల్ రైల్వే స్టేషన్ కు గొప్ప చరిత్రతో సాంస్కృతిక ప్రాధాన్యత కలిగి ఆధునిక సౌకర్యాలతో ఈ ప్రాంతం రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది.

వరంగల్ నగర నడి ఒడ్డున ఉన్న వరంగల్ రైల్వే స్టేషన్ కు గొప్ప చరిత్ర ఉంది. ఈ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఢిల్లీ చెన్నై ప్రధాన మార్గంలో భాగం. ఈ స్టేషన్ నిర్మాణం కాకతీయ వాస్తు శిల్పం నుండి ప్రేరణ పొందింది. ఇది ఈ ప్రాంత సంస్కృతి వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఈ స్టేషన్‌లో కొత్త ప్లాట్ ఫారలు, ట్రాక్‌లు, సౌకర్యాల జోడింపు తోసహా అనేక విస్తరణలు, ఆధునికరణలు చేపట్టబడినయి. వరంగల్ రైల్వే స్టేషన్ ఒక ప్రధాన రవాణా కేంద్రం. ఇది నగరాన్ని భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు కలుపుతుంది. దీనికి నాలుగు ప్లాట్ ఫారంలు, పెద్ద సంఖ్యలో ప్రయాణికులకు సేవలను అందిస్తుంది. ప్రస్తుతం ఈస్టేషన్ విశాలమైన కన్ కోర్స్, వెయిటింగ్ హాల్స్ ఫుడ్ స్టాల్స్ మరియు రెస్ట్ రూములతో సహా వివిధ ప్రయాణికులకు అను కూలమైన సౌకర్యాలతో మరింత పునరావృద్ధి అవుతుంది. దివ్యాంగ ప్రయాణికులకు ప్రత్యేక టాయిలెట్స్, ర్యాంపులు వంటి సదుపాయాలను కూడా కలిగి ఉంది. వరంగల్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది.

### నాన్ సబర్బన్ గ్రేడ్ 3గా వర్గీకరణ

నాన్ సబర్బన్ గ్రేడ్ 3గా వర్గీకరించారు. ఖాజీపేట విజయవాడ సెక్షన్‌లో ఉన్న ఈ స్టేషన్ రూ. 41.09 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 31,887మంది ప్రయాణికుల రాకపోకలతో కాజీపేట హనుమకొండ వరంగల్, చుట్టుపక్కల ఉన్న ప్రయాణికులకు సేవలు అందిస్తుంది. వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ఒక జత రైళ్లు ఒరిజినేట్/టర్మినేట్ అవుతాయి. దాదాపు 137 రైళ్లు ఇక్కడ ఆగుతాయి. ఈ స్టేషన్ న్యూఢిల్లీ, హౌరా, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, సికింద్రాబాద్, తిరుపతి వంటి అనేక దిశలలో ముఖ్యమైన సూపర్ ఫాస్ట్ రైళ్లకు స్టాపులను కలిగి ఉంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద గుర్తించబడి సుమారు రూ. 25.41 కోట్ల వ్యయంతో ఈ స్టేషన్‌ను పునరాభివృద్ధి చేస్తున్నారు. ఇందులో ముఖ్యంగా స్టేషన్ భవనం ముఖద్వార అభివృద్ధి, ఆకర్ష నీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు. ప్రయాణికుల సౌకర్యార్థం 12మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు మూడు లిఫ్టులు, 4ఎస్కాలెటర్ల ఏర్పాటు, ప్లాట్ ఫారం ఉపరితల మెరుగుదలలు, ఇప్పటికే ఉన్న టాయిలెట్స్‌కు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణం, వెయిటింగ్ హాల్ అభివద్ధి చేయడం, స్టేషన్ ఆవరణలో పచ్చ దనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల చేయడం, స్టేషన్ ప్రాంతాల్లో కళలు, సాంస్కృతిక చిత్రీకరణ, ప్రయా ణికులకు అనుకూలమైన సంకేతాలు, రైల్వే సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి ఏర్పాటు చేపట్టానున్నారు. ఇందులో ఇప్పటివరకు 50శాతం పైగా పనులు పూర్తయ్యవని, మిగతావి పురోగతిలో ఉన్నాయని ఈ ఆర్థిక సంవత్సరంలోనే మొత్తం పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో రైల్వే అధికారులు పెట్టుకున్నారు.

# శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్‌డే

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూస నరేంద్రస్వామి ఆధ్వర్యంలో సైన్స్ టీచర్లు ఘనంగా సైన్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రధానోపాధ్యాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన రోడ్డు ప్రమాదాల నివారణ, మానవుని జీర్ణవ్యవస్థ పనితీరు, కిడ్నీల పనితీరు మొదలగు ఎగ్జిబిట్లను ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నరేంద్రస్వామి మాట్లాడుతూ సైన్స్ అనేది నిత్యజీవితంలో మమేకమై ఉంటుందని, సైన్స్ అంటే మన గురించి, మన చుట్టూ ఉన్న పరిసరాలు ప్రకృతిని గూర్చి నిరంతరం తెలుసుకోవడమేనని అన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన భౌతికశాస్త్ర ప్రయోగాలలో అత్యంత ఆసక్తికరమైనది సివి రామన్ ఎఫెక్ట్ అని, ఈ పరిశోదన ద్వారా సముద్రం, ఆకాశం నీలిరంగులోనే ఎందుకు ఉంటుంది, పగలు నక్షత్రాలు ఎందుకు కనబడవు ఇలాంటి మరెన్నో అద్భుతమైన ప్రశ్నలకు ఆసక్తికర అంశాలను జోడించి విద్యార్థులు ప్రయోగాన్ని ఏర్పాటు చేసినందుకు వారిని అభినధించారు. సివి రామన్ కనుగొన్న సైన్స్ సూత్రాలే ప్రామాణికమని, సైన్స్ రంగంలో ఎవరు చేయలేని అద్భుత సహసాలను, పరిశోధనలను అత్యంత సునాయాసంగా ఛేదించి ప్రపంచ వినువీధిలో మన దేశ పతాకాన్ని రెపరెపలాడించిన గొప్ప వైజ్ఞానికవేత్త సివి రామన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, అంజయ్య, ధనలక్ష్మి నరేందర్‌లు గైడ్ టీచర్స్ గ వ్యవహారించారు. కార్యక్రమములో ఇతర ఉపాధ్యాయులు కవిత, సుజాత, శ్రీనివాస్ దేవరాజు, తిరుపతి, రంగాచారి, సంపత్, సుహాసిని, జ్యోత్స్న తదితరులు విద్యార్థులకు సలహాలు సూచనలు అందిస్తూ ప్రయోగాలు ఏర్పాటు చేయడంలో మార్గదర్శకత్వం వహించారు.

# ఒప్పందం ఉల్లంఘించిన వారికి భూమిపై హక్కులు లేవు

### పదవీ పలుకుబడితో రామస్వామి భూమిని అన్యాక్రాంతం చేశాడు.. న్యాయం చేయాలని బాధిత కుటుంబం

నవతెలంగాణ-నర్సంపేట

కొనుగోలు ఒప్పందం ఉల్లంఘించినందున గుగులోతు రామస్వామికి భూమిపై హక్కులు లేవని రామ చంద్రమోహన్ అనే వ్యక్తి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మాధన్నపేట రోడ్డులోని సర్వే నెంబర్ 111/1/91లోని 6.30 ఎకరాల భూమి మా కుటుంబ సభ్యులైన రామ అనసూయదేవి, రామ జగన్మోహన్‌లకు చెందినదని పేర్కొన్నారు. 2019 జనవరి 17న రామ స్వామి అనే వ్యక్తితో ఎకరం ఒక్కంటికి రూ. 50లక్షలు చొప్పున కొనుగోలు ఒప్పందం చేసుకొన్నామని తెలిపారు. రామ స్వామి తన పదవీ పలుకుపడి ప్రోద్బలంతో 2.30 ఎకరాలను సేవాలాల్ గుడి, పెద్దమ్మగుడి గుడిసెలు వేసి అన్యాక్రాంతం చేసి తమ కుటుంబ సభ్యులను మానసికంగా ఒత్తిడికి గురిచేశాడని ఆరోపించారు. ఇతని వల్ల రెండున్నర ఎకరాల భూమిని కోల్పోవాల్సి వచ్చిందని వాపోయారు. కాగా ఒప్పందం ప్రకారం 2019 అక్టోబర్ 17 వరకు మొత్తం భూమిని కొనుగోలు చేసి పూర్తి డబ్బులు చెల్లించాల్సి ఉండగా మా కుటుంబ సభ్యులు రామస్వామి వద్దకు వెళ్లి మిగతా డబ్బులు చెల్లించాలని అడగగా ఇచ్చేది లేదని ఏమి చేసుకుంటారో చేసుకొండి అంటూ భయభ్రాంతులకు గురిచేశాడని తెలిపారు. ఇట్టి భూమిపై జరిగిన అన్యాయానికి మా అమ్మ మానసికంగా ఒత్తిడికి లోనై ఆరోగ్యం క్షీణించి మరణించిందని ఆవేదన వెలుబుచ్చారు. మా అన్న రామ జగన్మోహన్ వేదనపడి గుండెపోటుతో మృతి చెందాడని చెప్పారు. దీనివల్ల మా కుటుంబ పరిస్థితి చిందర వందరగా మారిందన్నారు. ఒప్పందం గడువు ముగిసి ఐదేండ్లు అయినప్పటికీ రామస్వామి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల మా సొంత అవరానికై ఇట్టి భూమిని పెండెం రామానంద్, ఒర్సు తిరుపతి, పంబి వంశీ అనే వ్యక్తులకు విక్రయించి నోటరీ చేశామని తెలిపారు. ఇకపై వీరికి మాత్రమే ఈ భూమిపై సర్వహక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. రామస్వామికి ఎలాంటి హక్కులు లేవని, జిల్లా జడ్జిగారి ఆదేశాలకు తాము కట్టుబడి గౌరవిస్తామిని తెలిపారు.



# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని పలు వీధుల్లో శుక్రవారం దోమల నివారణకు గాను గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. వీధుల్లోని సైడ్ కాలువలలో దోమల మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాల్లూరి రఘు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ముంజల స్వామి ఇటీవల మరణించగా శుక్రవారం పర్వతగిరి సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్ దశదిన కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట డైరెక్టర్ దొమ్మటి లక్ష్మి నారాయణ, కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, చిరుత విజయ్, రాజు, బోట్ల బాస్కర్ తదితరులు ఉన్నారు.

# భౌతిక, విజ్ఞానశాస్త్రంపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి



### శ్రీఅభ్యస్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట

భౌతిక, విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.మోహన్‌దాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ అభ్యాస్ స్కూల్‌లో కరస్పాండెంట్, చైర్మన్ నరహరి స్వాతి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నేషనల్ సైన్స్ డే వేడుకల్లో విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక ప్రదర్శనలు చేశారు. డాక్టర్ మోహన్‌దాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నవీన్ తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డాక్టర్ మోహన్‌దాస్ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర పరిశోదనలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. భౌతిక, విజ్ఞాన శాస్త్రంపై సీవీ.రామన్ అమితమైన ఆసక్తిని కనపపర్చారని వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశంలో సైన్స్ అభివృద్ధికి సీవీ రామన్ విశేషంగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. శాస్త్రీయ ఆలోచనలు భవిష్యత్తు ఆవిష్కరణలకు దోహదపడాలని సూచించారు. పలు రకాల ఆలోచింపజేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి మాధవి, సైన్స్ టీచర్ తేజస్వినీ, సుమా కేఎస్ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ రాకేష్, ఉపాధ్యాయులు రఘు, రియాజ్, శ్రావణి, పద్మ, శోభ, పీడీ అశోక్, నవీన్, నరసింహారెడ్డి తదితర విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మథర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో సైన్స్ డే

మథర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో నేషనల్ సైన్స్‌డే నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాసికంటి రమేష్, ప్రిన్సిపాల్ నవిత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని గురిజాల జెడ్పీ హెచ్ఎస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో ఈ వేడుకలకు ప్రధానోపాధ్యాయురాలు పీ. అర్పిత అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైన్స్ ను అధ్యయనం చేసి శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చు కోవాలన్నారు. నిత్యజీవితంలో ఇమిడి ఉన్న సైన్స్‌ను అవగాహన చేసుకోవాలని సైన్స్ లేనిదే ఈ జీవకోటి మొనగాడలేదని గ్రహించాలని అన్నారు. ఈ వేడుకల్లో చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, క్విజ్ రంగోలి, ఫజిల్ టెస్ట్, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్స్‌కు సంబంధించిన పాటలు ఉపన్యాసాలతో విద్యార్థులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ పోటీలలో ప్రతిభా పాటవాన్ని కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. సైన్స్ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన సైన్స్ టీచర్స్ ఈ చంద్రశేఖర్, ఏ చంద్రకళ, ఎం రాజేష్ లను హెచ్ఎం అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈ.చంద్రశేఖర్, ఎమ్ఏ. సాదత్, ఏ చంద్రకళ ,ఎం నాగరాణి, ఎండీ. రాయ బోస్,వి రవి కుమార్,బీ. రవీందర్, బీ.రమేష్ సీహెచ్ సంతోష్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



**పర్వతగిరి** : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విజ్ఞాన శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర వెంకట రామన్,రామన్ ఎఫెక్ట్‌ను పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం సంబంధించి దాదాపు 50ఎగ్జిబిషన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి జి. శ్రీనివాస్ సందర్శించి విద్యార్థుల సైన్స్ బిట్లను పరిశీలించారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి మాట్లాడుతూ ఏ దేశమైతే సైన్స్ పరంగా అభివద్ధి చెందుతుందో ఆదేశం అన్ని విధాలుగా అభివద్ధి కి బాటలు వేస్తాయన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులుగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు పాక రమేష్ బాబు సైన్స్ ఉపాధ్యాయులు ఏ మనోహర్, డి రవికుమార్, ఎస్ రవీందర్, సిహెచ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని కొంకపాకలో స్కూల్ కాంప్లెక్స్, గెజిటెడ్ హెచ్.ఎం. ఏ.భిక్షపతి ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అపర్ణ ఆధ్వర్యం లో సైన్స్ డే వేడుకలు నిర్వ హించారు. మండలంలోని రోళ్లకల్ ఆర్‌డిఎఫ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ భాషబోయిన రాములు ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని ప్రభుత్వం మోడల్ జూనియర్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే, పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులు కే. శివప్రసాద్ టీం ప్రథమ ప్రథమ, కే అశ్వినిటీం ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. వీరికి కళాశాల ఇన్చార్జ్ భవాని పాల్గొని బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుమన, రాజేశ్వరి, వేణుగోపాల్, కల్పన,సురేష్ అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని విజడం పాఠశాలలో ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ ఆధ్వర్యంలో సివీ రామన్ జయంతి సందర్భంగా సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**వర్ధన్నపేట** : మండల కేంద్రంలోని అరబిందో పాఠశాలలో సైన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్‌సింగ్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాడ నుండి విడనాడి ప్రతి ఒక్కరు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. దైనందిన జీవితంలో సైన్స్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వర్, వీరన్న ఉపాధ్యాయులు విద్యార్థుల బృందం పాల్గొన్నారు.



**కాశిబుగ్గ** : విద్యార్థులలో సజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అల్లూరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోజెస్ క్రిష్టఫర్ అన్నారు. శుక్రవారం దేశాయిపేట రోడ్డులోని ఓయాసిస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి అధ్యక్షతన నిర్వహించగా డాక్టర్ మోజెస్ క్రిస్టఫర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావాలన్నారు. దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో కొత్తపుంతాలు తొక్కుతోందని సామాన్యుల కష్టాలను తీర్చేదిశగా పరిశోధనలు పురోగతి గతి సాధిస్తున్నాయన్నారు. ఎంజీఎం వైద్య నిపుణుడు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలే అత్యుత్తమ మార్గమన్నారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్‌పై ఆసక్తిని పెంచి వారి ఆలోచనలకు సానపెట్టి నూతన ఆవిష్కరణలు చేసే దిశగా సైన్స్ ఫెయిర్ చేపట్టినట్లు తెలిపారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య, ఆహారం, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూనికేషన్, ఎన్విరాన్‌మెంట్, వేస్ట్ మేనేజ్‌మెంట్, సైన్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ అనే ప్రధాన అంశాలపైన ఎగ్జిబిట్స్‌ను రూపొందించారు. కార్యక్రమంలో పాఠశాల ట్రెజరర్ జన్ను అరుణ పరంజ్యోతి పాల్గొన్నారు.

### శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో..

లేబర్ కాలనీలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి సివి రామన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, రిజ్వానా, అనూష, రత్నం, రాజశేఖర్ పాల్గొన్నారు.

## పరకాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి

**నవతెలంగాణ-పరకాల**

పరకాల పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కృషి చేస్తున్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన 1,2,3 వార్డుల విస్తృతస్థాయిసమావేశానికి భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన, ఎస్సీ వర్గీకరణ తో పాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమపథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ సమన్వయ కమిటి సభ్యులు సోదా రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటెరు రాంమూర్తి, మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, కుంకుమేశ్వర అలయకమిటి ఛైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, పావుశెట్టి వెంకన్న, బండి సదానందం, ఎండి.రంజాన్ అలీ, నల్లెళ్ల అనిల్‌కుమార్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, చిన్నాల గొనాథ్, బుర్ర రాజమోగిలి, బండి సదానందంగౌడ్, నల్లెల అనిల్, డాక్టర్ మడికొండ శీను, పాలకుర్తి శ్రీనివాస్, వార్డ్ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలి

**నవతెలంగాణ-భీమదేవరపల్లి**



ప్రభుత్వం మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలని సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చార్వాక అన్నారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో సైన్స్‌దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. నిజ జీవితంలో మానవులు వాడే వస్తువులు పరికరాలు సైన్స్ సూత్రాలపై ఆధారపడి ఉంటాయన్నారు. శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణల కోసం తమ జీవితాలు త్యాగం చేశారని గుర్తుచేశారు. సైంటిఫిక్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ తమ ఇంద్రజాలం ద్వారా కొందరు స్వామిజీలు ప్రజలను మోసం చేసే విధానాలను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, రణధీర్‌రెడ్డి, సైంటిఫిక్ స్టడీ ఫోరం వరంగల్ అధ్యక్షులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం

**నవతెలంగాణ-ఆత్మకూరు**



గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. మండలకాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన కటాక్ష పూర్, హౌజుబుజుర్గు నీరుకుళ్ళ, పెంచికలపేటలో పార్టీ గ్రామ అధ్యక్షుల అధ్యక్షతన ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలు, గ్రామ అభివృద్ధి పనులు, గ్రామాల్లోని సమస్యలను కావలసిన పనుల, ఎస్సీవర్గీకరణ, బీసీ కులగణనపై ఆయా గ్రామాల్లో ముఖ్య నాయకులతో కార్యకర్తలతో రమేష్ చర్చించారు. ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం బీసీ,ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ఆయా గ్రామ కమిటీలు ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశాల్లో ఆత్మకూర్ ఏఎంసీ చైర్మన్ బీరం సునందసుధాకర్‌రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు కంచె రవికుమార్, ఎండి.గఫూర్, మార్క రజినికర్, ఏరుకొండ రవీందర్‌గౌడ్, పర్వతగిరి రాజు, ముద్దం సాంబయ్య, అర్షం వరుణ్ గాంధీ, అంబటి రాజస్వామి, బోరిగం స్వామి, ఎంకతాల రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాలవాసు, రేవూరి జయపాల్ రెడ్డి,ఉడుత మహేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ శాంతి పండుగ

**నవతెలంగాణ-నయీంనగర్**

ప్రపంచ శాంతి పండుగ సందర్భంగా శుక్రవారం వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కుంట రవికుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పగడాల సరళాదేవి, ప్రొఫెసర్ విజయబాబులు హాజరై మాట్లాడుతూ ప్రపంచ శాంతి పండుగ ఆవిర్భావం, అవశ్యకత గురించి వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి పూర్వవిద్యార్థి ప్రొఫెసర్ విజయబాబు శాంతి స్థాపనలో విద్యార్థుల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం బాలశాంతి దూతలుగా లౌక్య చిన్ముద్ర, అర్జున్‌లకు అవార్డులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల సురేష్, బొమ్మినేని నరసింహారెడ్డి, కామిరెడ్డి ప్రత్యూష, బూర కష్ణవేణి, గోవర్ధన రాజగోపాలచారి, మిట్ట మోహన్‌రెడ్డి, మామిడి విమలబాయి, వల్లపురెడ్డి సరళ, రుద్రంగి, పథ్వీ, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తనిష్క్‌లో హైపోథైరాయిడిజంపై వైద్యులకు సదస్సు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హనుమకొండ తనిష్క్ జ్యువలరీ స్టోర్ నందు వరంగల్ వైద్యులకు హైపోథైరాయిడిజం పై చర్చ అవగాహనా సదస్సును హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో హాజరైన ప్రముఖ వైద్యులకు ఎండ్రోక్రోనోలోజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్ తన ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం వైద్యులు హైపోథైరాయిడిజంపై విస్తత చర్చల్లో పాల్గొన్నారు. వివిధ అంశాలపై ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నరేష్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పి ఆర్‌ఓ చైర్మన్ తమ ప్రెసెంటేషన్ ఇచ్చారు . ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ చెవి ముక్కు గొంతు నిపుణులు సోమా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తనిష్క్ బాధ్యులు మాట్లాడుతూ సమాజహిత కార్యక్రమాలకు తనిష్క్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. స్టోర్ మేనేజర్ రావణ్ వర్మ వైద్యులను స్వాగతిస్తూ తనిష్క్ గురించి చెప్పారు. తనిష్క్ వరంగల్ యాజమాన్యం హాజరైన అతిథులను ఘనంగా సన్మానించారు. తనిష్క్ యాజమాన్యానికి ఫ్రాంచైజీ పార్టనర్ యశోద నారాయణ రావు, వైద్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ప్రవీణ్, సజన్, అవినాష్, సజనా నరేష్ కుమార్, ఓంప్రకాష్, సోమేశ్వర్, పుల్లూరి తిరుపతి సీనియర్ డాక్టర్స్ పాల్గొన్నారు.

## షైన్ సింటిలేస్ సైన్స్‌ఫేర్

**నవతెలంగాణ-నక్కలగుట్ట**





సదిరం స్నిగ్ధవర్షిణి

సీవీ.రామన్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ సైన్స్ డే సందర్భంగా హనుమకొండ హంటర్‌రోడ్‌లోని షైన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం షైన్ సింటిలేస్ సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను పరిశీలించి విద్యార్థులలో దాగిఉన్న నిగూఢమైన విజ్ఞాన, సాంకేతిక శక్తిని రేపటి తరాలకు అందించే విధంగా వారిలో జిజ్ఞాస, పరిశోధన కౌశలాలను ప్రదర్శించేలా ఉన్నాయని విద్యార్థులను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మూగల రమా, డైరెక్టర్ పి.రాజేంద్ర కుమార్, షైన్ ఐఐటి కో-ఆర్డినేటర్ మూగల రమేష్, ప్రిన్సిపాల్ పి.విశాల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## పదవతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి



**నవతెలంగాణ-సుబేదారి**

మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి వార్షికపరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇందుకుగాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 తేదీ వరకూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.30 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, 67మంది సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో 6339 మంది బాలురు, 5671 మంది బాలికలు మొత్తం 12010 విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విభాగాల శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఎల్పీఓ గంగాభవాని, పోస్టల్ అధికారి పాపాజీ, ఆర్టీసీ ఆర్‌ఎం ధరమ్ సింగ్, ఏటీవో అన్వర్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి, ఎంవిఐ వేణుగోపాల్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దృఢసంకల్పంతో ప్రయత్నిస్తే విజయం మీదే...

- ఎన్ఐటీలో స్ప్రింగ్‌స్ప్రీ 2025 వేడుకలు ప్రారంభం
- జ్యోతిప్రజ్వలన చేసిన సినీనటుడు డాక్టర్ బ్రహ్మానందం



**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

విద్యార్థులు తమ లక్ష్యాల మేరకు నిరంతరం ధృఢసంకల్పంతో కష్టపడి పనిచేస్తేనే విజయం వరిస్తుందని ప్రముఖ హాస్యనటుడు డాక్టర్ కే.బ్రహ్మానందం అన్నారు. ఎన్ఐటీ వరంగల్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం స్ప్రింగ్‌స్ప్రీ -2025 వేడుకలన ఎన్ఐటి ఆడిటోరియంలో ముఖ్యఅతిథి డాక్టర్ కె.బ్రహ్మానందం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బ్రహ్మానందంతోపాటు ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ అధ్యక్షులు ప్రొఫెసర్ పి. శ్యామ్ ప్రసాద్, స్టూడెంట్ ఆక్టివిటీ వైస్‌ప్రెసిడెంట్ (సాంస్కృతిక) ప్రొఫెసర్ బి.శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.బ్రహ్మానందం మాట్లాడుతూ ఎన్ఐటీ వరంగల్‌లో తాను పొందిన ఆదరణకు ఆనందం వ్యక్తం చేశారు. శ్రోతల్లో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థుల నుండి భవిష్యత్తులో అబ్దుల్‌కలాంలు, బ్రహ్మానందంలు ఉండబోతున్నారన్నారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని ప్రధానంగా పరిగణించాలని ఆరోగ్యకరమైన ఆలోచనలు ఉన్న మనిషి ఉత్తమమైన పనులు చేయగలడని పేర్కొన్నారు. చివరగా, మంచి చేద్దాం, మంచిగాజీవిద్దాం, ఆనందంగా ఉండండి అని సందేశాన్ని విద్యార్థులకు అందించారు. సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శిం చేందుకు స్ప్రింగ్‌స్ప్రీ 25 వేదికగా నిలుస్తుందని దేశం నలుమూలల నుండి విద్యార్థులు సంగీతం, నృత్యం, నాటకం, ఇతర సాంస్కృతిక పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తారని తెలిపారు.

ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ స్ప్రింగ్‌స్ప్రీ 25 ఉత్సవానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవాన్ని అద్భుతమైన ప్రారంభంతో ఆరంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ వారిలోని ప్రతిభను ప్రదర్శించే గొప్ప వేదికగా స్ప్రింగ్‌స్ప్రీ 25 నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొనే విద్యార్థులు తమ విశేష ప్రతిభను ప్రదర్శించి, ఎన్ఐటీ వరంగల్ ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.శనివారం జరిగే సంగీతం, నత్యం, నాటకం, ఫొటోగ్రఫీ, కళలు, మేధోపరీక్షలు, అనేక ఇతర సాంస్కృతిక పోటీలకు స్ప్రింగ్ స్ప్రే 25 వేదికగా నిలుస్తుంది అన్నారు.

**బౌన్సర్ల అత్యుత్సాహంతో జర్నలిస్టుల ఇబ్బందులు...**

ఎన్ఐటీలో కార్యక్రమ వేడుకలను కవర్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులు బౌన్సర్లు చూపించిన అత్యుత్సాహంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మొదటి రోజే బౌన్సర్ల రూపంలో ఇలాంటి చేదు అనుభవం ఎదురైతే ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని జర్నలిస్టులు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్వాహకులు దృష్టి సారించాలని కోరారు.

## కిట్స్ వరంగల్ లో జాతీయ సైన్స్ డే వేడుకలు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

సివిల్ సెమినార్ హాల్‌లో 'సైన్స్‌లో గ్లోబల్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్ కోసం విక్షిత్ భారత్ కోసం భారతీయ యువతకు సాధికారత' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కిట్స్ వరంగల్ లో ఫిజికల్ సైన్సెస్ (పి యస్) విభాగము వారు సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ కౌన్సిల్ తో కలిసి సంయుక్తంగా సైన్స్‌లో గ్లోబల్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్ కోసం విక్షిత్ భారత్ కోసం భారతీయ యువతకు సాధికారత అనే అంశంపై సివిల్ సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం ను జాతీయ సైన్స్ డే సందర్భంగా సివిల్ సెమినార్ హాల్‌లో లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) లో నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. దీనిని ముఖ్య అతిథి, ఎన్ఐటీ వరంగల్ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పత్రి వెంకట శ్రీలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ఎన్ఐటీ వరంగల్ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పత్రి వెంకట శ్రీలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరించారు. కొత్త సవాళ్లు మరియు అవకాశాలను ఎదుర్కోవడానికి తాజా పరిశోధన కార్యకలాపాలను ఆమె వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్ ఇంజనీరింగ్ ఆస్ట్రోబయాలజీ ఇటీవలి పురోగతులు అనువర్తనాలను ఆమె వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను అభిరుచితో అభ్యసించాలి కానీ పలానా ఇంజనీరింగ్ పేరుతో కాదు" అని తద్వార మీ ఆశయ సాధన తో జీవితం ఫల ప్రదం అవుతుంది అని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి ,అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ఫిజికల్ సైన్సెస్ విభాగం కార్యనిర్వాహక అధ్యాపక బృందంను మరియు విద్యార్థి సమన్వయకర్తల బృందాన్ని జాతీయ సైన్స్ డే ను నిర్వహించినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, హెడ్, ఐక్యూఏసీ ఆర్ ఈ, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం

**నవతెలంగాణ-నయీంనగర్**



వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఏసీపీ భోజరాజు, ఎస్ఐలు సాధిక్‌అలీ, రవీందర్, మధుబాబులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలను నేటితరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీలు నాగయ్య సురేంద్ర, సత్యనా రాయణ, ఆర్ఐలు సతీష్, శ్రీనివాస్, స్పర్జన్‌రాజ్, ఆర్ఎస్ఐ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

నేటి యువత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ సాంకేతిక సమాచార సాధనాలు ఉపయోగిస్తూ ఆ వస్తువులనే జీవితంలో భాగంగా మార్చుకుంటూ ఎలాంటి శారీరక శ్రమ లేకపోవడం వల్ల, సరైన పోషకాల ఆహారం తీసుకోకపోవడం వల్ల జీవనం, ఆరోగ్యం అనేక ఒడిదొడుకులకు గురవుతున్న నేపథ్యంలో కేయూ విద్యార్థుల అందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా నిన్న కేయూలో స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్, కేయూ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ప్రత్యేకంగా విద్యార్థినీలకు వైద్య పరీక్షలు యూనివర్సిటీ సమ్మక్క ఉమెన్ హాస్టల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేయూ వీసీ కే.ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడుతూ యువత ఎప్పుడూ ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే దేశం ముందుకు పోతుందన్నారు. ఈ సందర్భంగా 153 మంది విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థి సంక్షేమ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి.నిరంజన్ శ్రీనివాస్ నిర్వహించగా గైనకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ అమతుల్ హప్సా ఆధ్వర్యంలోని డాక్టర్ల బందం పరీక్షించారు. వాగ్దేవి ఫార్మసీ కాలేజీ ఉచిత మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మనోహర్, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ పి.రాజ్ కుమార్, అదనపు డైరెక్టర్‌లు డాక్టర్ సుజాత, డాక్టర్ నరేందర్, సమ్మక్క హాస్టల్ డైరెక్టర్ రుమానా అబుద్దిన్, ప్రియాంక, పిఆర్‌ఓ పథ్వీరాజ్, మేడికవర్ హాస్పిటల్ క్యాంప్ ఆఫీసర్ ప్రవీణ్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మండలంలో జెడ్పీసీఈవో ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-ధర్మసాగర్**

ధర్మసాగర్ మండలంలో హనుమకొండ జెడ్పీసీఈవో విద్యాలత శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎంపీడీవో కార్యాలయంలో పలురికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలు స్థానిక ఎంపీడీవో అనిల్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నమూనా ఇందిరమ్మ గృహాన్ని, మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. తాగునీటి వసతుల పరిశీలనలో భాగంగా మండల కేంద్రంలోని ఓహెచ్ఎస్ఆర్‌ని, నర్సింగరావుపల్లి నందలి ఓహెచ్ఎస్ఆర్‌ని, గ్రామపంచాయతీ నందు నిర్వహింపబడుచున్న తాగునీటి వసతికి సంబంధించి 8 రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.అనిల్ కుమార్, చందునాయక్, ఆర్డబ్ల్యూయస్ డిఈఈ, ఎంపీఓ ఆఫజల్, సంబంధిత గ్రామకార్యాదర్శులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన నాయకులు

**నవతెలంగాణ-దామెర**

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయము, రైతు వేదిక, నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయం వరకు సీసీ రోడ్డు వేయుటకు రహదారి నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, దురిశెట్టి బిక్షపతి, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పోరాడి అండగా నిలబడదాం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

జర్నలిస్టులు అనేక సమస్యలకు గురవుతున్నారని జనని హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ ఉపాధ్యక్షుడు జయపాల్, కోశాధికారి దామోదర్, ఆర్గనైజర్ వెంకన్న అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన జర్నలిస్టుల జనని హౌసింగ్ సొసైటీ మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి కోసం ఒకరు, ఒకరి కోసం అందరూ సమిష్టిగా నిలబడాలనే ఉద్దేశ్యంతో జర్నలిస్టుల భవిత కోసం సొసైటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలో జర్నలిస్టుల సంఘటిత శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, రిజిస్ట్రేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు













**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని హనుమకొండ కేయూసీ రోడ్ లోని ఏకశిల హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకుని విద్యార్థులు పలు రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ స్వయంగా తయారుచేసి, ప్రదర్శించారు. సోలార్ పవర్ ఇరిగేషన్, భూకంప అలారం, ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్, హైడ్రో ఎలక్ట్రిసిటీ, రెయిన్ క్లాత్స్ డిటెక్టర్ వంటి ఎగ్జిబిట్స్ పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఈ ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా శాస్త్రీయ దక్పథం పెంపొందుతుందని, ముఖ్యంగా ప్రతి విద్యార్థి సజనాత్మకంగా ఆలోచించే తత్వాన్ని ప్రోత్సహించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సీవీ.రామన్ పరిశోధనల నుంచి ప్రేరణ పొంది, మరిన్ని కొత్త కొత్త పరిశోధనలు, ఆవిష్కరణలకు నాంది కావాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజా రెడ్డి, ఉపాధ్యాయులు సిరాజ్, గుర్మీత్ కౌర్, సింగారపు స్వాతి, స్వాతి, దీపిక, సుహాసిని, కర్ణాకర్, వీరస్వామి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**భావుపేటలో జాతీయ సైన్స్ దినోత్సవం**

**ఎల్కతుర్తి** : మండలంలోని భావుపేట జెడ్పీహెచ్ఎస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం ఇన్‌చార్జీ హెచ్‌ఎం మధుకర్ సామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి.రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రాజెక్టుల ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా 6 నుండి 8వ తరగతి విద్యార్థులకు సి.వి.రామన్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీ ఎం.రవికుమార్ పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో...**

**వేలేరు** : మండలంలోని ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్‌లలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రంగోలి తోపాటు, సైన్స్ ప్రయోగాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. అనంతరం సర్ సీవీ.రామన్, రామన్ ఎఫెక్ట్ ద్వారా ప్రపంచ ఖ్యాతి పొందారని, సైన్స్ అభివద్ధికి ఎంతో కషి చేసిన ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం జి.రాజన్న, శ్రీదేవి, ఉపాధ్యాయులు దయాకర్, వేణు, సారమ్మ, సుధాకర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఏకశిలలో ఘనంగా సైన్స్ ఫేర్ వేడుకలు**

**ఐనవోలు** : ఐనవోలు మండల పరిధిలోని వరంగల్-ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ, స్టేట్ స్కూల్స్ లో సైన్స్ ఫేర్ పోటీలు ఘనంగా నిర్వహించారని, విద్యార్థులు అద్భుతమైన శాస్త్రీయ ప్రతిభ కనబరిచి, పాఠశాల స్థాయి బహుమతులకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా. గౌరు తిరుపతి రెడ్డి గారు తెలిపారు. మిషన్ ఇనోవేషన్ ఆఫ్ ఏకశిల అనే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులు గైడ్ టీచర్స్ సహకారంతో తయారుచేసిన సుమారు 407 ప్రాజెక్టులను పరిశీలించి, బహుమతులకు ఎంపికైన విజేతల్ని, ఉపాధ్యాయుల్ని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.బాబా మాట్లా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలలు , నిష్ణాతులైన శిక్షకులను ఏర్పాటు చేసి, శాస్త్రీయ విధానాలని బోధింపచేస్తున్నామని, రేపటి భారతావనికి యువ సైంటిస్టులను అందించాలనే సుసంకల్పంతో మిషన్ ఇన్నోవేషన్ ఇన్ ఏకశిల అనేనినాదంతో ముందుకు వెల్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రవికిరణ్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ గైడ్ టీచర్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**పింగిలి కళాశాలలో ...**

**నయీంనగర్** : పింగిలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వడ్డేపల్లి లో సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ పోషకాహార సంస్థలో ఎఫ్- స్థాయి శాస్త్రవేత్త డాక్టర్ రాజేందర్‌రావు హాజరై మాట్లాడుతూ పిల్లలందరూ పర్యావరణాన్ని శాస్త్రీయ దక్పథంతో అవగాహన చేసుకున్నప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులందరూ మహనీయ శాస్త్రవేత్తల ఆదర్శాలను పునికి పుచ్చుకొని గొప్పగా ఎదగాలని భవిష్యత్‌లో దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రపంచ స్థాయి పరిశోధనలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, డాక్టర్ డి సురేష్ బాబు, డాక్టర్ సునీత, డాక్టర్ మహేష్, డాక్టర్ లకన్ సింగ్, డాక్టర్ సుభాషిని, డాక్టర్ శ్రీలత, జ్యోతిర్మయి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

**డిస్నీల్యాండ్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే**

**దామెర** : దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో ఉన్నత పాఠశాలలో ఎంతో ఉత్కష్టంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. సైన్స్ డే ను పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్‌ఫెయిర్‌ను పాఠశాల సైన్స్ ఉపాధ్యాయ బందం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా 249 సైన్స్ ఎగ్జిబిట్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వారు చేసిన ఎగ్జిబిట్ ల గురించి ఎంతో చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి, సైన్స్ అభివద్ధికి ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహదపడతాయన్నారు. దయ్యాల సదయ్య మాట్లాడుతూ సివి రామన్ భౌతిక శాస్త్రానికి కాంతి పుంజమైన రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడం మన భారతదేశానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బాలుగు శోభారాణి,దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్‌లు విద్యార్థుల కషిని అందుకు సహకరించిన గైడ్ టీచర్లను ప్రశంసించారు. ఈ సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కషి చేసిన ఉపాధ్యాయులు ఎస్.శివాజీ, సిహెచ్.ప్రసాద్, సిహెచ్. మధు, ఎం.రాజిరెడ్డి, ఎం.సురేష్ బాబు, ఎం.రవికుమార్, జయలక్ష్మి, ఎన్.భవ్య, అర్షియాలను యాజమాన్యం ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**కారుణ్య స్కూల్లో సైన్స్ ఎక్స్‌పో**

**సుబేదారి** : హనమకొండ హంటర్ రోడ్‌లోని కారుణ్య హైస్కూల్ లో శుక్రవారం సైన్స్ ఎక్స్‌పో 2౩ 25 నిర్వహించినట్లు కారుణ్య హై స్కూల్ ప్రిన్సిపాల్ పి.అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ శాస్త్రీయ ప్రతిభను ప్రదర్శించారన్నారు. ఈఎక్స్‌పో విద్యార్థుల సృజనాత్మకతను, పరిశోధనా దక్పథాన్ని ప్రోత్సహిస్తూ, సైన్స్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచేందుకు కీలకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమానికి యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం కీలమని కారుణ్య ప్రిన్సిపాల్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం మార్చి 01, 2025

## చలివేంద్రాన్ని ప్రారంభించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆటో(లడ్డు) ఎండి షైబుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు ప్రారంభించారు ఈ వేసవిలో ప్రయాణీకుల దాహార్తి తీర్చాలని కృతనిశ్చయంతో చలివేంద్రం ఏర్పాటు చేసిన లడ్డును అభినందించారు ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు టూల్ కిట్లు పంపిణీ

- ఎన్పీడీసీఎల్ పులుసు నాగేశ్వరరావు



నవతెలంగాణ -ములుగు

విద్యుత్ ఉద్యోగుల భద్రతా ప్రమాణాలను మెరుగు పరచడానికి టూల్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ పులుసు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ములుగు డివిజన్ కార్యాలయంలో ములుగు సెక్షన్, మల్లంపల్లి సెక్షన్ క్షేత్రస్థాయి విద్యుత్ ఉద్యోగులకు టూల్ కిట్లు, సేఫ్టీ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎండీ ఆదేశానుసారం టూల్ కిట్లు అందజేసినట్టు చెప్పారు. ప్రతి లైనులో పనిచేసే ప్రతి సిబ్బంది భద్రతా ప్రమాణాలు పాటించాలని, వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ వేణుగోపాల్, ములుగు ఏఈ బానోతు రవి, ములుగు, మల్లంపల్లి క్షేత్ర సాయి విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలు తీరేనా ?

- భూపాలపల్లి నుంచి కాటారం డివిజన్‌కు తరలుతున్న భూసేకరణ ఫైల్స్
- ఆందోళనలో భూ నిర్వాసితులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారంలో నూతనంగా నెలకొల్పిన రెవెన్యూ (సబ్ కలెక్టర్) డివిజనల్ కార్యాలయంలో సాధారణ పనులు మాత్రమే కొనసాగుతున్నాయి. ఈ డివిజన్ పరిధిలోని మల్హర్‌రావు మండల పరిధిలోని తాడిచర్ల, కాపురం గ్రామాల పరిధిలో పెద్ద ఎత్తున జెన్కో ఆధ్వర్యంలో ఓసీపీ ద్వారా బొగ్గు తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భూసేకరణ విభాగంలో అనేక సమస్యలు తలెత్తాయి. వీటిని సత్వరమే పరిష్కరించాల్సిన రెవెన్యూ విభాగం కనీసం ఫైళ్లను కూడా డివిజన్ కార్యాలయానికి చాలాకాలం పాటు తరలించ లేదు. ఇటీవల కాలంలోనే భూసేకరణకు సంబంధించిన దస్తావేజులను తరలిస్తున్నారు.

జిల్లాల ఏర్పాటు అనంతరం ఉమ్మడి కరీంనగర్ లోని మంథని నియోజకవర్గం డివిజన్ కార్యాలయం నుంచి తూర్పు మండలాలు (మల్హర్, కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెలను భూపాలపల్లి జిల్లాలో కలిపారు. దీంతో మంథని రెవెన్యూ డివిజన్ పరిధి తాడిచర్ల ఓపెన్ కాస్ట్ ల్యాండ్ అక్వేషన్ కాగితాలన్నీ భూపాలపల్లికి తరలించారు. ఇది



జరిగిన పదేళ్ల తర్వాత 2023లో కాటారం కేంద్రంగా రెవెన్యూడివిజన్ ఏర్పాటు చేశారు. కార్యాలయం ఏర్పాటు చేసి నెలలు గడిచినా తాడిచర్ల మైన్ కు సంబంధించిన భూసేకరణ ఫైళ్లు మాత్రం భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోనే ఉన్నాయి. దీంతో పలుమార్లు తమ దస్త్రాలను కాటారానికి తరలించాలని నిర్వాసితులు పలుమార్లు అధికారులకు విన్నవించారు. దీంతో స్పందించిన ప్రభుత్వం ఎట్టకేలకు భూసేకరణ ఫైళ్లు కాటారానికి తరలిస్తున్నారు. ఫైళ్ల తరలింపు నత్తనడకన సాగుతోంది. మరో 10 రోజుల్లో ల్యాండ్ అక్వేషన్ ఫైల్స్ పూర్తిస్థాయిలో కార్యాలయానికి చేరనున్నట్లు తెలిసింది.

### ఏండ్లుగా పెండింగ్‌లోనే..

ఓపెన్ కాస్ట్ ఏర్పాటుకు జెన్కో సంస్థ తాడిచర్ల, కాపురం గ్రామాల పరిధిలో 2295పై చిలుకు ఎకరాల భూమిని నిర్వాసితుల నుంచి సేకరించారు. ఇందులో 753 ఎకరాలకు పైగా పట్టాభూమి, అటవీ శాఖకు చెందిన 132 ఎకరాలు ఉండగా మిగతా 1410 ప్రభుత్వ భూమిగా ఉంది.అదే విధంగా కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు కాపురం, అన్సాన్ పల్లి గ్రామాల్లో 8.31 ఎకరాల పైచిలుకు, ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటుకు 16 ఎకరాల పైచిలుకు భూమిని నిర్వాసితుల నుండి సేకరించారు. భూపాలపల్లి జిల్లా ఏర్పాటు అనంతరం మంథని డివిజన్ కార్యాలయంలోని 600 ఎకరాలపై చిలుకు సంబంధించిన పెండింగ్ ల్యాండ్ అక్వేషన్ పత్రాలు భూపాలపల్లి డివిజన్ కార్యాలయానికి చేరుకున్నాయి. వీటిలో 500 ఎకరాల మేరకు నిర్వాసితులకు అధికారులు పరిహారం అందించారు. ఈ భూమిలో కోర్టు కేసులు, అభ్యంతరాలు ఇతర సమస్యలతో సుమారు 90 ఎకరాలు ఏళ్లుగా పరిహారం పెండింగ్‌లో ఉంది. అలాగే ఆర్అండ్ఆర్ సంబంధించిన 9మందికి నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు 137 మందికి ప్లాట్స్ పంపిణీ చేయాల్సి ఉంది. తాడిచర్ల డేంజర్ జోన్ ఇళ్ల సేకరణ పీఎన్ ప్రకటనుకే పరిమితం చేశారు. మంథని, భూపాలపల్లి డివిజన్ కార్యాలయాల్లోని పెండింగ్ కాగితాలు అటు ఇటు తిరుగుతూనే ఉన్నాయి. కానీ, వాటికి పరిష్కార మార్గాలు మాత్రం దొరకడం లేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నూతన కార్యాలయంలో అయినా తమ భూ సమస్యలు ఓ కొలిక్కి వస్తాయనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.





# సద్గురు సంత్ సేవాలాల్ మార్గం సేవా మార్గమే...

- మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

సద్గురు సంత్ సేవాలాల్ మార్గం సేవా మార్గమేనని, మన సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ... ములుగు జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేపించి పనులు ప్రారంభించినట్టు చెప్పారు. కమ్యూనిటీ హాల్‌తోపాటు, అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామన్నారు. గిరిజనాభివృద్ధి కోసం వరాలు కురిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ.2 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. సేవాలాల్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 17వేల కోట్ల ను ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించిందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సేవాలాల్ మార్గం అనుసరించాలి : కలెక్టర్

సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం అనుసరణీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారాల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పోరిక గోవింద నాయక్ మాట్లాడుతూ.. బంజారాలు విధంగా ఏకతాటిపై ఉండాలని, సేవాలాల్ ఆశయాలను కాపాడుకోవాలని అన్నారు. బంజారాలు, ముఖ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ, విద్యుత్‌శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరిగేషన్ 4, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం 7, మిషన్ భగీరథ 15, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం 28, విద్యుత్ 11 మొత్తం 65 పనులు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. పుష్కరాల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. స్నానఘట్టాలు, రహదారులు, తాగునీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులు నిరాటంకంగా పర్యవేక్షణ చేయాలని, పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు.



అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, విద్యుత్‌శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయశాఖ డీఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ- ములుగు

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కే సరిత కన్వీనర్‌గా వ్యవహరించగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పాల్గొని మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులకు క్విజ్ పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. అనంతరం ప్రోగ్రాం కో కన్వీనర్ డాక్టర్ ఎం అనిల్ కుమార్ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ భాస్కర్, కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకురాలు డాక్టర్ పి విజిత, భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు టి అనిత, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జై శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ జై సోమన్న , కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్ కవిత, డాక్టర్ కే సరిత, డాక్టర్ పి నాగమణి, బి శిరీష, డాక్టర్ జయశంకర్, డాక్టర్ పి ఉదయశ్రీ, ఆర్ తేజులత, టీ శ్రీను, మహమ్మద్ మౌలానా, టి అనిత, వి. నవీన్, ఎస్ రమేష్,లక్ష్మి, ఐలయ్య, షరీఫా తదితరులు పాల్గొన్నారు.

## 100శాతం ఫలితాలు సాధించాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

పదవ తరగతిలో వందశాతం ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న పదవతరగతి పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు, 1724 మంది బాలికలు మొత్తం 3449మంది హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. పరీక్షలు నిస్సంకోచంగా రాసేలా సన్నద్ధం చేయాలని అన్నారు. గత సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గత సంవత్సరం 92.96 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం అధిగమించాలని సూచించారు. సమావేశం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డీపీఆర్ఓ శ్రీనివాస్, పరీక్షల విభాగం ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన గుండు నాగభూషణంను ఘనంగా సత్కరించి, ఆయన సతీమణి పద్మకు గృహోపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సుమారు 40 సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ సేవలను కొనియాడారు. ఏదేని సమస్య ఉంటే రిటైర్డ్ ఉద్యోగులు తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్‌లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, పోలీసు అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన నాగ భూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-గణపురం

నిర్దేశిత సమయంలో సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మెసర్స్ లక్ష్మి గణపతి ఇం డస్ట్రీస్, బుర్రకాయల గూడెం మెసర్స్ జానకిరామ్ ఆగ్రో ఇండస్ట్రీని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తో కలిసి తనిఖీ చేశారు. 2023-24 సీజన్‌కు సంబంధించిన రబీ, 2024-25 ఖరీఫ్ సీఎంఆర్ రైస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. మిల్లర్లను నిరంతర పర్యవేక్షణ చేస్తూ రబీ, ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ

- డీఈఓ ఎం రాజేందర్ పర్యవేక్షణ

నవతెలంగాణ-గణపురం

డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన 143 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధన, పాఠశాల నిర్వహణ తదితర విషయాలపై శుక్రవారం చేల్పూరు లోని జిల్లా పరిషత్ పాఠశాలలో శిక్షణ ప్రారంభించారు. జిల్లాకు143 మంది ఉపాధ్యాయులను 2024 డిఎస్సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. వీరికి పాఠ్య పుస్తకాలను సంపూర్ణంగా ఉపయోగించుకునే విధంగా, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను వచ్చే నెల 3వరకు జిల్లా స్థాయిలో శిక్షణను నిర్వ హిస్తారు. డీఈఓ ఎం రాజేందర్ పర్యవేక్షణలో ప్రారంభమైన శిక్షణను అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాగిత లక్ష్మణ్ శిక్షణను కొనసాగించారు. విద్యా సామర్థ్యాలు, అభ్యసనా ఫలితాలకు సంబంధించి పిల్లలను ఎలా సన్నద్ధం చేయాలనే దానిపై శిక్షణ రిసోర్స్ పర్సన్ అవగాహన కల్పించారు. బోధన, వార్షిక ప్రణాళిక తయారీ, పరీక్షల నిర్వహణ, తదితర అంశాలను నేర్పించనున్నారు. పాఠశాల విద్యాశాఖ యాప్ విధి విధానాలు, యూడైస్ వినియోగం, టీఎల్ఎం తయారీ, మూల్యాంకణ పద్ధతులు తదితర కార్యక్రమాలపై వివరించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, కమ్యూనిటీ మొబలైజ్ అధికారి సామల రమేష్, మండల విద్యాధికారి ఓరుగంటి ఉప్పలయ్య, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

- ఎస్ఐ శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-చిట్యాల

ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని ఎస్సై శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాకతీయ హై స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థుల ఎగ్జిబిట్స్ ప్రదర్శనలు పరిశీలించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ అంకిత్‌తో కలిసి పాఠశాల యాజమాన్యంను అభినందించారు. సివి రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం జాతీయ పండుగల తో పాటుగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు, టాలెంట్ టెస్టులకు హాజరయ్యేలా సన్నద్ధం చేరిస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలి

- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కురెందుల సమ్మక్క

నవతెలంగాణ -తాద్వాయి

అంగన్‌వాడీ సమస్యలు, సమ్మె హామీలు, మినిట్స్ కాపీలకు జీవోలు అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కురెందుల సమ్మక్క డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన సమ్మక్కను శుక్రవారం మండల కేంద్రంలోని కాటాపూర్‌లో సంఘం నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మక్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. అద్దె భవనాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, టీఏ, కూరగాయల బిల్లులు, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పెంచాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వ ఉద్యోగులకిచ్చే సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రంజిత, నాయకురాళ్ళు సరిత, నిర్మల, వెంకటలక్ష్మి, రమ, శ్రీకళ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ బిడ్డ వినూత్నకు కళా మంజరి అవార్డు

- మంత్రి సీతక్క సన్మానం

నవతెలంగాణ -ములుగు

ములుగు మండలం మారుమూల ఏజెన్సీ గ్రామమైన జగ్గన్నగూడెంకు చెందిన ఈక సుశీల, కుమారస్వామి దంపతుల పెద్ద కుమార్తె ఈక వినూత్న ప్రతిభ చాటింది. స్థానిక బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతూనే ఫిబ్రవరి 9న కర్ణాటకలో జరిగిన ప్రోగ్రాంలో పాల్గొని నాట్య కళా మంజరి అవార్డు అందుకున్నారు. కాగా, డాన్స్‌పై మక్కువతో ఐదేండ్లుగా కూచిపూడి భరతనాట్యం నేర్చుకుంటూ అనేక అవార్డులు సాధించింది. 2022 జనవరి 2న నిజామాబాద్‌లో నాట్య కుసుమ పురస్కార్, 2022 జూలై 24న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నంది నాట్య పురస్కారం, 2022 డిసెంబర్ 24న తిరుపతిలో నాట్యరత్న పురస్కారం, 2023 జూన్ 18న రవీంద్ర భారతిలో స్వర్ణ నంది పురస్కాం అందుకున్నారు. అనంతరం గోవాలో జరిగిన పోటీల్లో సింగపూర్‌కు సెలెక్ట్ అయింది. కానీ తల్లిదండ్రుల దగ్గర ఆర్థిక స్తోమత లేనందున పంపించలేదు. ప్రస్తుతం ములుగు పట్టణ కేంద్రంలో గల తపస్వి కూచిపూడి డ్యాన్స్ అకాడమీలో కోచ్ శ్వేత వద్ద నాట్యం నేర్చుకుంటోంది. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క శుక్రవారం ములుగులోని ఆమె క్యాంపు కార్యాలయంలో వినూత్నను సన్మానించి ఆర్థిక సహాయాన్ని అందిస్తానని తెలిపారు.

## ప్రమాదాలు కలిగిస్తే చర్యలు : ఎస్సై కమలాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

చెరువుల్లో, పంట పొలాల్లో, అడవుల్లో కరెంట్ తీగలు అమర్చి మనషులకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. మండలంలోని దుంపెల్లిగూడెం, రంగాపూర్ గ్రామాలలో శుక్రవారం పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీ చేసి వారితో మాట్లాడారు. చెరువులలో చేపలు పట్టేటప్పుడు నీటిలో కరెంటు వైర్లు, పంట పొలాలకు రక్షణ నిమిత్తం, వన్యప్రాణులను వేటాడేందుకు కొందరు కరెంటు తీగలు, ఉచ్చులు అమరుస్తు న్నారన్నారు. వాటి వల్ల మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని, కరెం టు తీగలకు బదులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా కరెం టు వైర్లు, ఉచ్చులు పెడితే తమకు సమాచారమివ్వాలని సూచించారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి మోడల్ పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త సర్ సివి రామన్ ప్రతిపా దించిన పరిక్షేపణ సిద్ధాంతాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిన దినాన్ని సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. కాగా విద్యార్థులు దాదాపు 30 మంది ఎగ్జిబిట్లు ప్రదర్శించారు. ఎంఈఓ జి దివాకర్ హాజరై సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు జిల్లా, జాతీయస్థాయి వరకు ఎగ్జిబిట్లు ప్రదర్శించేలా ప్రతిభ చాటాలన్నారు. అనంతరం నిర్వహించిన క్విజ్, రంగోలి, వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ గండు కుమార్ ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పైడాకుల అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

- కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు చింత క్రాంతి

నవతెలంగాణ- గోవిందరావుపేట



బీసీ కోటాలో పైడాకుల అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత క్రాంతి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల కోసం కష్టపడే వ్యక్తి అశోక్ అన్నారు. సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, గొంధి కిరణ్, యూత్ మండల ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, యూత్ గ్రామ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## సర్వే వివరాలను ఆన్లైన్‌లో పక్కాగా నమోదు చేయాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి శుక్రవారం ఎంపీడీఓలతో డేటా ఎంట్రీ ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వివరాలను నమోదు కాని కుటుంబాల కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగిన సర్వేలో భాగంగా వచ్చిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో, అలాగే మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని? వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి అయ్యిందా? లేదా? అని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం, ప్రజాపాలన సేవా కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, అలాగే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకి సంబంధించి ఆయన మాట్లాడుతూ ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలను త్వరగా పరిశీలన పూర్తిచేసి, గ్రామాల వారీగా తుది జాబితాను తయారు చేయాలన్నారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఖచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా జాబితాలను తయారు చేయాలని, నిబంధనలను పాటించకుండా అనర్హులను జాబితాలో చేరిస్తే ఆయా పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## దిగజారి విమర్శిస్తే నాయకులు కాలేరు

- జనగామ ఎమ్మెల్యేకు హితవు పలికిన కాంగ్రెస్ నేతలు

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



రాజకీయాల్లో గుర్తింపు రావాలంటే ప్రజల మనసులు గెలవాలని ఎదుటిపక్షం నాయకులపై అవాకులు చివాకులు పేదితే గుర్తింపు రాదని నాయ కులు కాలేరని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రజాప్రతి నిధులుజనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డికి హితవు పలికారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జనగామ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్ తదితరులు మాట్లాడారు. గడిచిన పది సంవత్సరాలలో జనగామ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చకుండా ఇక్కడ ఉన్న రిజర్వాయర్ నీళ్లను ఇ తర ప్రాంతాల వారికి దోచిపెట్టినట్లు ఆరోపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అబద్ధాల మాటలతో కాలం గడపాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. జనగామ, చేర్యాల మిట్ట ప్రాంతానికి గోదావరి జిల్లాలను తీసుకొచ్చింది కాంగ్రెస్‌పార్టీ అన్నారు. అశ్వరావుపల్లి నుంచి వయా జనగామకు, గండిరామారం నుంచి బొమ్మకూరు, వెల్దండ, తపాస్పల్లి, మద్దూరు ప్రాంతాలకు సస్యశ్యామలం చేసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని, వారి సహకారాన్ని ప్రజలు ఎప్పుడు మర్చిపోలేరన్నారు. ఇప్పటికైనా అబద్ధాల మాటలతో పూట గడపడం మానుకోవాలని ఎమ్మెల్యేను హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో నర్మెట మండల పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, బడికే కిష్టస్వామి, తుపాకుల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు నామాల శ్రీను, భస్సీ నాయక్, వల్లాల మల్లేశం, సాధం జంపన్న, బైరగోని చంద్రం, గడ్డం నర్సయ్య, చిక్కుడు వెంకటేష్, కర్రె పర్శారములు, బక్క ప్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలయేసు పాఠశాలపైన చర్య తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

**నవతెలంగాణ-జనగామ**




దేవరుప్పుల మండల కేంద్రంలో గల బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యాహక్కు చ ట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని దానిపై చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం కి జిల్లా ఉపాధ్యక్షురాలు సుమా అధ్యక్షత వహించగా ధర్మభిక్షం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా బాలయేసు పాఠశాల యాజమాన్యం పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూల్ ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా స్కూల్ యజమాన్యంతో కుమ్మక్కయ్యారు ఆరోపించారు. సమస్య పరిష్కారం చూపక పోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అని, ప్రజలే యాజమాన్యాన్ని తరిమికొడతారన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆర్యా రాజేష్, సౌజన్య, సాత్విక, స్నేహ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల విందుగా డోలారోహణం

**నవతెలంగాణ-పాలకుర్తి**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొ ని హరిహరుల క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం కన్నుల విందుగా డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన డోలారోహణ కార్యక్రమంలో వసంతోత్సవం, పుష్పయాగం, సదస్యము, పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి సునీల్ శర్మ, మత్తగజం నాగరాజు, డీవీఆర్ శర్మ, ఓం ప్రకాష్, రాములు తో పాటు వాహన కారులు, అత్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**




ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవా లని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిఅదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 5 నుంచి ఇంటర్‌పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణను పూర్తిచేయాలని, ప్రశ్నపత్రాలు జిల్లాలకు తరలించామని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ ల్లో నుంచి పోలీస్ స్టేషన్లకు పంపించాలన్నారు. ప్రశ్నపత్రాల తరలింపును పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య చేపట్టాలన్నారు. పరీక్షలు నిర్వహించిన సంబంధిత జవాబు పత్రాలను పోస్టల్ ద్వారా పంపే వరకు జిల్లాల్లో అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని,విద్యార్థులను పూర్తిగా తనిఖీచేశాకే లోపలికి అనుమతించాలని, ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ఈ పరీక్షలను నిర్వహించాలని సీఎస్ వివరించారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను తీసుకొని రావడానికి వీల్లేదని సిఎస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఐఈవో జితేందర్ రెడ్డి, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీపీవో స్వరూప, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, ఆరోగ్య శాఖ పీఓ రవీందర్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల తనిఖీ

**నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్**



ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గహాలను సందర్శించి, తనిఖీలు చేపట్టాలన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం ఈరోజు (శుక్రవారం) మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ జిల్లాలోని వివిధ మండలాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గహాలను సందర్శించి, వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రతిభను పరీక్షించి, పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.

# పేరుకుపోయిన మొండి బకాయిలు

- రూ.5.71 కోట్లు పెండింగ్...
- నిర్లక్ష్యంగా మున్సిపల్ అధికారులు
- స్వయంగా రంగంలోకి దిగిన కలెక్టర్
- పన్ను వసూలుకు ప్రత్యేక డ్రైవ్

**నవతెలంగాణ-జనగామ**



జనగామ మున్సిపల్ కోట్లల్లో మొండి బకాలు పేరుకుపోయాయి. ఆరు నెలలకు ఒకసారి చెల్లించవలసిన పన్నులు ఆర్థిక సంవత్సరం చివరి నెలకు వచ్చినప్పటికీ జనగామ మున్సిపల్ పరిధిలో కనీసం 40 శాతం వరకు కూడా అధికారులు వసూలు చేయలేకపోయారు. పన్నుల వసుల్లె మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరులు కాగా ఈ విషయంలోనే మున్సిపల్ సిబ్బంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని విమర్శలున్నాయి.మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో మున్సిపల్ అధికారులు మూడు రకాలుగా పన్నులను విధిస్తున్నారు. అందులో నివాసం ఉంటున్న గృహాలు 12698, మిక్స్‌గృహాలు 1657, కమర్షియల్ షెటర్లు 1057 మొత్తంగా 15414 ఉన్నాయి. వీరు రూ.5కోట్ల71లక్షల 21 పన్ను బకాయిలున్నాయి. వీటిలో అధికంగా రూ.2లక్షలకు పైగా నలుగురు, రూ. రూ.1.50లక్షలకు పైగా ఏడుగురు, రూ.1 లక్షకు పైగా ఏడుగురు, రూ.50 వేలకు పైగా పన్ను బకాయిలుఉన్నవారు 39మంది ఉన్నారు. ఒక ఆర్థిక సంవత్సరంలో 6 నెలలకు ఒకసారి పన్ను వసూలు చేయాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ ప్రతి సంవత్సరము ఆర్థిక సంవత్సరం చివరి రెండు నెలలు ఫిబ్రవరి మార్చి లో మున్సిపల్ అధికారులకు పన్ను వసూ లు చేయాలనే ఆలోచన రావడం శోచనీయమని పలువురు విమర్శి స్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా గ్రామాలలో 94 శాతం పన్నులు వసూలు అయి నట్లుగా సమాచారం. కానీ జనగామ మున్సిపాలిటీ పరిధిలో 41శాతంకు మించకపోవడం మున్సి పల్ అధికారుల సిబ్బంది సిబ్బంది నిర్లక్ష్యంగా చెప్పవచ్చు.

### స్వయంగా రంగంలోకి దిగిన కలెక్టర్

పన్ను బకాయలు కోట్ల రూపాయల్లో ఉండటంతో జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ ప్రత్యేక దృష్టిపెట్టారు. తానే స్వయంగా పన్ను బకాయలు అధికంగా ఉన్న కమర్షియల్ షట్టర్ల యజమానుల వద్దకు వెళ్లి వెంటనే పన్నులు చెల్లించాలని చెప్పి వసూలుచేయించారు. దీంతో జనగామ మున్సిపల్ పరిధిలో కమర్షియల్ షట్టర్ యజమానులు, ప్రజలు కూడా అప్రమత్తమైనట్లు తెలుస్తుంది. తాము చెల్లిస్తామని స్వయంగా ముందుకు వస్తున్నట్లు సమాచారం. పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ కమర్షియల్ షాప్ యజమానులు, ప్రజలకు సూచించారు.

### పన్నుల వసులకు ప్రత్యేక డ్రైవ్

పేరుకుపోయిన బకాయిల వసూలుకు ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేశారు. 30వార్డుల్లో వార్డు అధికారులతో పాటు ప్రత్యేక అధికారులు బకాయిల వసుల కోసం ప్రత్యేక దృష్టి పెట్టారు. బకాయిలు చెల్లించకపోతే ఆస్తులను జప్తు చేస్తామని అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. ఫిబ్రవరి నెల లోనే ఇప్పటివరకు రూ. 2 కోట్ల 34 లక్షల బకాయిలను వసూలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

### 100శాతం బకాయిలు వసూలు చేస్తాం : వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్



మార్చి నెలలోపు 100శాతం బకాయిలను వసూలు చేస్తాం. బకాయిల వసూళ్లపై కలెక్టర్ ప్రత్యేక దృష్టిని కేం ద్రీకరించారు. ఆరు నెలలకు ఒకసారి వసూలు కావలసిన పన్నులు ఆలస్యమైన విషయం వాస్తవమే. వీలైనంత త్వరలో 100 శాతం వసూలు చేసి జనగామ మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటాం.

## మేరు కులస్తులను బీసీ (ఏ) లో చేర్చాలి

**నవతెలంగాణ-పాలకుర్తి**



సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన మేరు కులస్తులను బిసి (ఎ) లో చేర్చి, కుట్టు మిషన్ వృత్తిదారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకో వాలని మేరు సంఘం మండల అధ్యక్షులు కీర్తి రాజ్‌కమల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుట్టు మిషన్ సష్టి కర్త జటగిరి శంకర దాస మయ్య హెూవే జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో గల మేరు సంఘం భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మేరు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, కొత్తకొండ వాసు, గూడూరు లెనిన్, సంగ వెంకటేశ్వర్లు, గూడూరు నిరంజన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**నవతెలంగాణ-కొడకండ్ల**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల మరియు మోడల్ స్కూల్ పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పరీక్ష ప్యాడ్ లను 134 మంది విద్యార్థులకు ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ఉత్తీర్ణత విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులు పోటీ తత్వంతో కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అందేయాకయ్య ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తికుమార్, రవికుమార్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపిక

**నవతెలంగాణ-జఫర్‌గడ్**



మండలంలోని కోణాయిచలం గ్రామానికి చెందిన చంద సాంబరాజు జాతీయస్థాయి సీనియర్ లెవెల్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు జన గామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఇటీవల హైదరాబాద్లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ షఉటింగ్ బాల్ పోటీల్లో సాంబ రాజు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు వచ్చే నెల మార్చి 1 తేదీ నుంచి నల్గొండ జిల్లాలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన నున్నట్లు తెలిపారు. కాగా సాంబరాజును జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి, అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షుడు బొజ్జపల్లి సుభాష్, పీఈటిలు దిలీప్, రాజు తదితరులు అభినందించారు.

## యువతకు బ్యాడ్మింటన్ కిట్ అందజేత

**నవతెలంగాణ-లింగాలఘణపురం**

మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్యాట రవి సహకారంతో అధ్యక్షులు కుంటి రాంచందర్ సమక్షంలో యువతకు బ్యాడ్మింటన్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ప్యాట రవి మాట్లాడుతూ యువత శారీరక దారుఢ్యం, మానసిక ఆరోగ్యం కోసం క్రీడల వైపు దృష్టిసారించాలన్నారు . యువత చెడు అలవాట్లను దూరం పెట్టి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, చెన్నూరి మల్లేష్, ఎదునూరి నాగరాజు, రా గల్ల నరేష్, ప్యాట యాకన్న,మేడ తిరుమలయ్య పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు పితృవియోగం

**నవతెలంగాణ-పాలకుర్తి**



మండలంలోని మంచుప్పుల మాజీ సర్పంచ్ బానోతు యాకూబ్ నాయక్ కు పితృవియోగం జరిగింది. యాకూబ్ తండ్రి బానోతు బాలునాయక్ అనా రోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడంతో బిఆర్ఎస్ మండల నాయకులు, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి మాధవరావుతో పాటు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బానోతు చత్రునాయక్, భూక్య యాకు నాయక్ లతోపాటు తదితరులు పాల్గొని బాలు నాయక్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

మాజీ సర్పంచ్ బానోతు యాకూబ్, బానోతు క్రాంతి ల తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ బాలు నాయక్ మతి చెందడం బాధాకరమన్నారు. గుడికుంట తండాకు తీరని లోటని తెలిపారు.

## దేవాదుల ద్వారా చెరువుల నింపి ఎండుతున్న వరి చేనులను కాపాడండి

ఎండిన పంట పొలాలను పరిశీలించిన సీపీఐ బృందం

సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

**నవతెలంగాణ-జనగామ**



దేవాదాల ద్వారా జిల్లాలోని చెరువుకుంటలను నీళ్లతో నింపి ఎండుతున్న పంటలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో ఎండిన పంట పొలాలను సిపిఐ, రైతు సంఘం నాయకులు పరిశీలించారు. వడ్లకొండ గ్రామంలో ఎండిపోయి, నెర్రెలు బారిన వరి పంటలను బర్రెలు, గొర్రెలు, పశువులు మేయడం చూసి ఆందోళన చెందుతున్న రైతులతో వారు మాట్లాడారు. అనంతరం రైతులను ఉద్దేశించి రాజారెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో జనగామ జిల్లాలో దేవాదుల ద్వారా నీరు తీసుకొచ్చి చెరువులు నింపడంలో ఇరిగేషన్, వ్యవసాయ అధికారుల సమన్వయ లోపంతో విఫలమయ్యారన్నారు. భూగర్భ జలాలు పడిపోయి నీళ్లు అందక పొట్ట దశకు వచ్చిన వరి పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. దీంతో వడ్లకొండ, గానుగపాడు, మరిగడి, పెద్దపాడు, ఎర్రగుంట తండా, గ్రామాల నుండి రైతులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం ముందు వచ్చి ధర్నా చేసే పరిస్థితి రావడానికి ఇరిగేషన్ అధికారులె బాధ్యత వహించాలని అన్నారు.

జిల్లాలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేవలం వడ్లకొండ గ్రామంలో రెండు మూడు వందల ఎకరాల పొలాలు ఎండిపోయినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కనీసం ఈ రెండు మూడురోజుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని నీళ్లు వదిలినట్లయితే కొంత మేర పంటలు దక్కుతాయని వారు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకొన్నారు. ఇక్కడి నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత వహించి,నీరు తీసుకొచ్చేంత వరకు ప్రత్యేక కషి చేస్తే తప్ప ఈ సాధ్యం కాదు అన్నారు. రైతులు అధైర్య పడకుండా పోరాటం ద్వారా సాధించుకుందామని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజారెడ్డి తో పాటు మోటి శ్రీశైలం, రై సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆది సాయన్న ,జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పరి సోమయ్య, నాయకులు బెదిగం చంద్రయ్య, కష్ణ, వెంకటాద్రి, సిపిఐ నాయకులు గుర్రం మధు, సుదర్శన్ డాక్టర్ పుప్పాల ఐలయ్య, నువ్వు కంటి నర్సింలు, చల్లగుండ సురేందర్ రెడ్డి, నామాల యాదగిరి,ఉప్పలయ్య, గైని కిష్టయ్య కాడబోయిన రవి, నరసయ్య, గుత్తి రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సాహిత్య చరిత్ర లో శంకర్ కు చోటు

**నవతెలంగాణ-లింగాలగనపురం**

ప్రముఖ కవి సుప్రసిద్ధ సాహితీవేత్త డాక్టర్ లింగంపల్లి రామచంద్రం సంపాదకత్వంలో రూపొందించిన.జనగామ జిల్లా సాహిత్య చరిత్ర. పుస్తకంలో జనగామ సాహితిమూర్తులలో లింగాల గణపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జనగామ శంకర్ తెలంగాణ సంస్కతికసారధి కవి గాయకులు రచయిత జనగామశంకర్.కు చోటు లభించడం జరిగింది .జనగామ జిల్లా సాహిత్య చరిత్ర. సంపుటిని ప్రముఖ కవి డాక్టర్ లింగంపల్లి రామచంద్రం చేతుల మీదుగా తన నివాసమైన గుండ్లగూడెం లో జనగామ శంకర్ తెలంగాణ సాంస్కతిక సారధి కవి గాయకులు అందుకోవడం జరిగింది ఈ అవకాశాన్ని కల్పింపజేసిన



సాహితిమూర్తులకు ప్రత్యేక కతజ్ఞతలు రచించి అందజేసిన డాక్టర్ లింగంపల్లి రామచంద్రం హదయపూర్వక కతజ్ఞతాభివందనాలు తెలిపారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నవతెలంగాణ-పాలకుర్తి**

సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థిని,విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ కీర్తిని గడించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి సూచించారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ రూపకల్పన ను ప్రదర్శించారు. సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకొని శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమించే విధంగా కషి చేయాలని తెలిపారు. శాస్త్రీయ భావాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ రంగోలి, సైన్స్ ఎగ్జి బిట్స్, పోస్టర్ మేకింగ్ వంటి ఈవెంట్స్ లలో విద్యార్థులు ప్రతిభను కనబరిచారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర అధ్యాపకులు సిహెచ్ అశోక్ కుమార్, ఏ అన్నపూర్ణ, అన్నవజ్జుల నరసింహమూర్తి, మాలతి, జయశ్రీ, సీనియర్ ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, స్టాఫ్ సెక్రెటరీ గుగులోతు బలరాం నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిని, విద్యార్థులు లక్ష్య సాధన కోసం ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గొప్ప గౌరవం దక్కుతుందని కార్మెల్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ లిజ్ బెత్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కారణాలు కాన్వెంట్ స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లిజ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు బాల్య దశ నుండి సన్మార్గంలో నడిచినప్పుడు జీవితంలో స్థిరపడతారని తెలిపారు. చీకటి జీవితాలకు వెలుగునిచ్చి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇతరులకు ఆదర్శంగా నిలిచినప్పుడే పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థుల కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీడ్కోలు సమావేశంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పదేళ్లుగా ఒకే పాఠశాలలో చదువుకొని చదువులమ్మ ఒడిలో సేద తీరుస్తూ విడిపోవడం పట్ల బాధను కలిగిస్తుందని భావోద్వేగానికి గురవుతూ విద్యార్థులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. విద్య జీవితంలో 10వ తరగతి వరకు కలిసి ఉండడం జీవితంలో మరుపు రానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల




మేనేజింగ్ డైరెక్టర్లు సౌమ్య, బ్లేస్సి, క్లాస్ టీచర్స్ రవి, ద్ లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని ప్రగతి విద్యాలయం, కార్మెల్ కాన్వెంట్ స్కూల్, సిద్ధార్థ విద్యాలయం, సుధా టెక్నో స్కూల్ లలో ఘనంగా జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఆయా పాఠశాలల్లో తయారుచేసిన ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించారు. సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని సాధించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, భారతదేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా ఉండే విధంగా విద్యార్థిని విద్యార్థులు కషి చేయాలని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు వీరమనేని వెంకటేశ్వరరావు, లిజ్ బెత్, జక్కుల రవీందర్, రాపాక విజయ్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

**లింగాలఘణపురం :** మండలం లోని వనపర్తి గ్రామ సమీపంలో పివిఆర్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం సైన్స్ ఫెయిర్ సైన్స్ టీచర్ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది. ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులు విండ్ మిల్ , చెట్లే యొక్క ఉపయోగాలు మరియు డీఫారెస్టేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ , హైడ్రాలిక్ లిఫ్ట్ , ప్లాస్టిక్ బాటిల్స్ తో గోడలు నిర్మించడం , ఆసిడ్ రైన్స్, ట్రాఫిక్ సిగ్నల్స్, కిరణజన్య సంయోగ క్రియ మొదలగు 63 ప్రాజెక్టులు ప్రదర్శించి ప్రతి మోడల్ గురించి వివరించడం





అయినది. దీనితోపాటు విద్యార్థులకు క్విజ్ పోటీలు సైన్స్ సంబంధిత పోటీలు నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ లతా రెడ్డి కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు అశోక్ రమేష్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ అంజుల మంజుల దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ అబ్దుల్ కలాం కల్పనా చావ్లా శ్రీనివాస రామానుజన్ లాంటి సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని ఉత్తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాలకు అనుగుణంగా సాధన చేయాలని తెలియజేశారు.

**బచ్చన్నపేట :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వాణి ఉన్నత పాఠశాల బచ్చన్నపేటలో విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , తల్లిదండ్రులు ఈ ప్రాజెక్టులను సందర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ఈ ప్రాజెక్టులు పలువురిని, ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందడమే కాకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మౌనిక, శ్వేత, శ్రీనివాస్, శ్రీలత, స్వాతి, హైమవతి, కపిల్ దేవ్, బాబు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం అందుబాటులోకి వచ్చిందని వెలికట్ట పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ ఫాతిమా ఫరా తెలిపారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట పల్లె దవాఖానలో 12 రకాల వైద్య సేవలపై వైద్యురాలు ఫాతిమా స్థానికులకు అవగాహన కల్పించారు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఔషధాలు, మందులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పల్లె దవాఖానాల్లో 12రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రతి ఉప కేంద్రాన్ని పల్లె దవాఖానాగా మార్చడం వల్ల ప్రభుత్వం వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. గర్భిణీలు, పిల్లలకు బుధ, శనివారాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, బిపి, షుగర్ ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. నవజాత శిశువులకు, కౌమార వయసు పిల్లలకు,వద్ధులకు ప్రత్యేక సేవలు అందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు, ఆశా కార్యకర్తలు జ్యోతి,మాధవి, మైబా, స్థానికులు పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చేయూత

### రూ.32వేలు అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-నెల్లికుదురు

గత అక్టోబర్ నెలలో రిటైర్ అయిన మేచరాజుపల్లి ప్రాథమిక పాఠశాల పూర్వ హెచ్ఎం సంపత్‌రావు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు రూ.32,000తో ఏర్పాటు చేసి పాఠశాలకు ఆ పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు మంగతాయతో కలిసి అందించాలని ఎంఈఓ రాందాస్ తెలిపాడు. శుక్రవారం సైన్స్ ప్రదర్శన నిర్వహించి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం 32 వేలతో వాటర్ ప్లాంట్ సమకూర్చిన రిటైర్డ్ హెచ్ఎం సంపత్‌రావు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశి కుమార్, స్వామి, కరుణాకర్, హరిసింగ్, జనితా, మధుకర్, రాజు, చంద్రయ్య, సంపత్ రావు, రజిత స్వప్న, శ్రావణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే

నవతెలంగాణ కొత్తగూడ

మండల కేంద్రంలో మేరు సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు గంగాపురపు బిక్షపతి అధ్యక్షతన కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హావే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబెర్ గూడూరు రాం చందర్ హాజరై వారు మాట్లాడుతూ రెడీమెడ్ దుస్తులతో టైలర్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మేరు కులస్తులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి మండలకార్యదర్శి ధీకొండ నర్సయ్య కోశాధికారి గూడూరు దుర్గప్రసాద్, సీనియర్ నాయకులు పొడిశెట్టి రవీందర్, గణేష్, రాంనర్సయ్య, మండల కమిటీ మెంబెర్స్ గట్ల శ్రీనివాస్, ధీకొండ సాయికుమార్, మాడి శెట్టి సురేష్, అడుప యుగేందర్, పొడిశెట్టి సురేష్ కొత్తకొండ వెంకన్న శ్రీను, చంద్రదీప్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలలో స్టేజీ నిర్మాణం

నవతెలంగాణ-గార్ల

విద్యార్థినులు చదువుతో పాటు సాంస్కృతిక, సాంప్రదాయ రంగాలలో ముందుండాలనే ఉద్దేశంతో స్టేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందని స్టేజీ నిర్మాణ దాత మైనంపాటి మురళీధర్‌రెడ్డి-శైలజ దంపతులు అన్నారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మైనంపాటి హన్మంతారెడ్డి-రంగమ్మ దంపతుల జ్ఞాపకార్థం లక్ష రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన స్టేజి నిర్మాణ దాత లైన మైనంపాటి మురళీ రెడ్డి-శైలజ దంపతుల చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థినులకు విద్యతో పాటు వేదిక అనేది జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. పలు అంశాలలో ప్రజల మధ్య మాట్లాడేందుకు స్టేజి భయం పోగొట్టేందుకు, డ్యాన్స్ లు, నాటికలు,వివిధ రకాలైన కళలను ప్రదర్శించడానికి ఆసక్తి ఉన్న వారికి ఈ వేదికలు ఉపయోగపడతాయని చెప్పారు. అనంతరం స్టేజీ నిర్మాణ దాతలను శాలువతో ఘనంగా సత్కరించారు.రానున్న పదవతరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థునులకు నగదు పారితోషికం అందజేస్తామని స్టేజీ దాతలు ఈ సందర్భంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్. కె.రియాజ్ పాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్ కుమార్, మాజీ హెచ్ఎం రాంప్రసాద్,ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, సురేందర్‌రెడ్డి, నరసింహస్వామి, అశ్వనీ, రజని, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన వడ్డెబోయిన లింగయ్య (45) అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.కాగా మృతుడు లింగయ్య కుటుంబానికి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, సానుభూతిపరులు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, సుతారి యూనియన్ సభ్యులు, వ్యవసాయ రైతుల సహ కారంతో సేకరించిన రూ. 22,800 వేల నగదు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ముందుగా లింగయ్య మృతదేహంపై పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఉన్నారు.



## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు

లైన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ అధ్యక్షులు పద్మం యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల తొర్రూరులో నేషనల్ సైన్స్‌డే సందర్భంగా 100మంది పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోన్ చైర్మన్ రేగూరి శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్లో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జల్లి లక్ష్మీనారాయణ, క్లబ్ ప్రధాన కార్యదర్శి చిలకమారి రామచంద్రయ్య, కోశాధికారి తల్లాడ ,హీరాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శాస్త్రీయతపై అవగాహన పెంపొందించాలి

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్ రమేష్

నవతెలంగాణ మహబూబాబాద్

ప్రతి సంవత్సరం ప్రపంచ వైజ్ఞానిక విజయాలను విద్యార్థులకు, సమాజానికి తెలియజేస్తూ సమాజంలో శాస్త్రీయ అవగాహనను పెంచి, నిత్య జీవితంలో శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకునేలా ముందడుగు వేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాజీ రమేష్ అన్నారు. వైజ్ఞానిక దినోత్సవ స్ఫూర్తితో సమాజంలో ప్రతి దినం లోతుగా పాతుకుపోతున్న మూఢ విశ్వాసాలను తరిమే దిశగా పాలకులు, మేధావులు ముఖ్యంగా ఉపాధ్యాయులు కంకణం కట్టుకోవాలన్నారు. మూఢ నమ్మకాలను కూడా సైన్సుకు లింక్ చేసి విచ్చలవిడి వాదనలు చేస్తున్న మూర్ఖులకు జ్ఞానోదయం కలిగించే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి అన్నారు.

## గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని రాంపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్వంలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు నూతన ఆలయ నిర్మాణానికి ఆర్‌జేఆర్ఎం డిగ్రీ కళాశాల అధినేత రావుల రంజిత్‌రెడ్డిని శుక్రవారం మండల కేంద్రంలోని కళాశాలలో యాదవ సంఘం కమిటీ సభ్యులు కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన రావుల రంజిత్‌రెడ్డి గుడి నిర్మాణానికి రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రావుల రంజిత్‌రెడ్డిని యాదవ సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్, మాడుగుల సోమన్న, కొమ్ము మల్లయ్య, వల్లపు లింగయ్య, కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి నోచుకోని తులారం ప్రాజెక్టు !?

**సక్రమంగా లేని కాల్వలు,**
**మరమ్మతులు శూన్యం**
**కోట్ల రూపాయాలు వెచ్చించినా రైతులకు**
**అందని సాగు నీరు**
**పట్టించుకోని అధికారులు, పాలకులు**

నవతెలంగాణ-బయ్యారం

వేలాది ఎకరాలకు సాగు, తాగు నీరు అందించేందుకు, రైతు ప్రయోజనాల కోసం నిర్మించిన ప్రాజెక్టు అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిర్జీవంగా కన్పిస్తోంది. ఓట్ల కోసం వచ్చే నాయకులు హామీలకే పరిమితమై పబ్బం గడుపుతున్న దుస్థితి నెలకొంది. నేటికీ అభివృద్ధికి నోచుకోక వృథాగా దర్శనమిస్తోంది. ఇదీ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గౌరారం గ్రామ పంచాయతీ పరిధి వినోభానగర్ సమీప అడువుల్లో 1942లో నిర్మించిన తులారాం ప్రాజెక్టు పరిస్థితి.స్థానిక రైతులు, బీఎస్‌గుప్తా ఏజెన్సీ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా 2002 డిసెంబర్ 25న తులారాం ప్రాజెక్టు పనులు ప్రారంభించి బీఎస్ గుప్తాగా నామకరణం చేసారు. 2200 ఎకరాలకు నీరందించే విధంగా ప్రాజెక్టు రూపొందించి పనులు పూర్తి చేసారు. కానీ, తులారం ప్రాజెక్టు ప్రధాన కాలువలు లేక భూములు వ్యవసాయానికి పనికి రాకుండా ఏడారిగా మారుతున్నాయి. అధికారులు ప్రభుత్వానికి కాల్వల నిర్మాణానికై సరైన సూచన చేయకపోవడంతో పనులు అస్తవ్యస్తంగా మారాయి. ప్రస్తుతం 500 ఎకరాలకు మాత్రమే నీరందిస్తూ చివర భూములకు నీరందక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల ఊబిలో కొట్టుకుపోతున్నారు. తులారాం లోతు ఉండటంతో నీరు సగం మాత్రమే పంట పోలాలకు ఉపయోగిస్తూ కాల్వల నుంచి నీరు బయటికి రాకుండా ప్రాజెక్టులోనే నీరు వృథాగా ఉంటుంది. ప్రాజెక్టు ఎత్తు పెంచి 20వేల ఎకరాలకు నీరందించే విధంగా రూపకల్పన చేయాలి. తద్వారా మండలంలోని గౌరారం, లక్ష్మి నర్సింహాపురం, బాలాజీపేట, వేంకట్రాంపురం, ఉప్పల పాడు, బయ్యారం, ఇర్సులాపురం గ్రామాలకు వ్యవసాయ నీరు అందించొచ్చని రైతులు చెబుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికగా ప్రారంభించి వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు వ్యవసాయానికి నీరందించాలని కోరుతున్నారు.





**తెలంగాణ రాష్ట్రంలోనూ అభివృద్ధి నిల్...**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఎర్పడినా తులారం ప్రాజేక్టు అభివృద్ధికి నోచుకోలేదు. తులారం ప్రాజేక్టుకు అత్యధికంగా నీరు యేరుల ద్వారా చేరుతుంది. ఈ ప్రాజేక్టు యొక్క కాల్వల మరమ్మత్తులు చేపట్టి, నిల్వ ఉంటున్న నీరును అంచనా వేసి ఇంకా ఆయకట్టు ఎత్తు పెంచితే తులారం ప్రాజేక్టు క్రింద వేల ఎకరాలను సాగునీరుతో పాటూ తాగునీరును కూడా అందించవచ్చు. ఏటా నిండుతున్న తులారం ప్రాజేక్టు నీరు కాల్వలు సరిగ్గా లేక రైతుల పంట పొలాలకు అందక వృధాగా పోతున్నాయి. గత పాలక ప్రభుత్వ కాలంలో అభివృద్ధి చెందని తురారం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా కూడా అదే దుస్థితిలో ఉందని రైతులు పేర్కొంటున్నారు.

**అభివృద్ధి పనులు చేపట్టాలి**

తులారం ప్రాజెక్టు మరమ్మత్తు, అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టి తులారం ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించాలి. కాల్వలు సరిగ్గా లేక సగం నీరు మాత్రమే బయటకు వస్తోంది. తద్వారా రైతాంగా నికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. ప్రాజెక్టు అభివృద్ధి కోసం గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర చేయడం, ఉద్యమాలు, ధర్నాలు, పోరాటాలు చేయడం జరిగింది ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం తులారం ప్రాజెక్టు మరమ్మతు పనులను తక్షణమే చేపట్టి, ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలి.



**నంబూరి మధు(రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు)**

# అలుపెరుగని పోరాట యోధుడు 'పాపన్నగౌడ్'

### విగ్రహ దాత బయ్య సోమయ్యగౌడ్

నవతెలంగాణ-మరిపెడ

బీసీల రాజ్యాధికారం కోసం ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, దేశ స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలుదిన త్యాగశీలి పాపన్న అని "భూ రక్ష "అగ్రి ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుండెపుడి గ్రామగౌడ నాయకుడు బయ్య సోమయ్య అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత గ్రామ గౌడ పెద్దలతో కలిసి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించిన అనంతరం విగ్రహానికి పూల మాలలు వేసి పాపన్న దేశ ప్రజల కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామంలో గౌడ కులానికి చెందిన మహిళలు కాటమయ్య పండుగ సందర్భంగా జల బిందెలను ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో తన జాతి కోసం ప్రాణ త్యాగానికై సిద్ధపడ్డాడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాడు ఆంగ్లేయులతో పోరాటాలు చేసిన మహనియుడు పాపన్న అని కొనియాడారు. అలాంటి మహనియుడి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయటంతో యువతకు స్ఫూర్తి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు విగ్రహ దాత బయ్య సోమన్నను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జగ్గిపోతుల వెంకన్న గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా నాయకులు లింగాల వీరభద్రం గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రేఖ సతీష్ గౌడ్, గుండగాని మధుసూదన్ గౌడ్, కుల అధ్యక్షులు రేఖ శ్రీనివాస్, పెద్దగౌడ్ బోడపట్ల రవి, గౌరవాధ్యక్షుడు బోడపట్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి రేఖ ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు బోడపట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

### - డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిపో మేనేజర్ పద్మావతికి పలు బకాయిల వివరాలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభాకర్, జి.రాంచంద్రయ్య, సోమన్నలు మాట్లాడుతూ డిపోలో సుమారు 130మందికి పైగా ఉన్నారని, వీరికి 2017 నుండి పిఆర్‌సి, సవరించిన ఆర్‌పిసి, ఈ. ఎల్, గ్రాట్యూవిటి,టీ. ఎస్. సి ఎరియర్స్ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పే స్కేల్‌కు అనుగుణంగా సుమారు లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి వెంకన్న, కార్యదర్శిగా గూడెల్లి రామచంద్రయ్య, కోశాధికారిగా కె.వి స్వామి, ముఖ్య సలహాదారులుగా సిహెచ్ వెంకన్న, డివి స్వామి ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నన్నపనేని రాజు, జి ఆర్ చంద్రయ్య, వెంకన్న, గట్టు ప్రభాకర్, దీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలి

నవతెలంగాణ-గూడూరు

మండల కేద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ఐటీడీఏ విద్యా కేంద్ర ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని శుక్రవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కోమలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/59,1/70 మరియు ఆర్టికల్ 19(5) కి విరుద్ధంగా గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గత 20ఏండ్ల క్రితం ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన విద్యా కేంద్రం ఉండేదని, ఆ విద్యా కేంద్రానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని కొందరు గిరిజనేతర్లు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని అట్టి నిర్మాణాలు వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోతుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగా నాగేశ్వరావు దొర, తుడుందెబ్బ జిల్లా, మండల అధ్యక్షులు బొల్లి సారయ్య, లింగాల కిరణ్ కుమార్, తుడుందెబ్బ నాయకులు పడిగా మంగయ్య దొర, కొట్టెం వజ్జయ్య, ఈసం మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



## యువత వ్యాపార రంగంలో రాణించాలి

### -జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు
### -శాంతి ఐరన్ అండ్ హార్డ్‌వేర్ షాపు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

యువత వ్యాపార రంగంలో రాణించాలని, దాంట్లో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కొని నిలబడాలని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శుక్రవారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్లో శాంతి ఐరన్ అండ్ హార్డ్‌వేర్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివద్ధి కావడానికి వ్యాపార రంగంలో మంచి లాభాలు వస్తాయన్నారు. రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయి కానీ వాటిని ధైర్యంతో ఎదుర్కోవాలని సూచించారు. అనవసరంగా అప్పులు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల ధరావత్ వెంకన్న, నాయకులు బానోత్ మల్సూర్ , అలవాల ఉపేందర్, బుష్కాక ముత్తయ్య, వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న, ప్రోపరేటర్లు బానోత్ శాంతి మల్సూర్, యాకూబ్, వసంత్, వారి కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర హరినాయక్, జరుపుల కాల్ నాయక్, మామిడాల ముసేష్ ఉన్నారు.



## సూర్యం సేవలు చిరస్మరణీయం

### - లయన్స్ క్లబ్ జిల్లా పూర్వగవర్నర్ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి, లయన్స్ క్లబ్‌కు, సేవలందించిన కీ. శే మాజేటి పూర్ణ సూర్యారావు ఈ నెల 18న అనారోగ్యం తో మృతి చెందారు. వారి ఇంటి వద్ద శుక్రవారం దశ దిన కర్మ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ అధ్యక్షత సంస్మరణ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశం లో లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యం సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలలో ధాతగా సహకారం అందజేసేవారని, సౌమ్యులని అన్నారు. సుందర సత్సంగ్, వాసవి క్లబ్, గోశాల సభ్యులు తదితరులు పాల్గొని సూర్యారావు చిత్రపటానికి పుష్పాలతో నివాళి అర్పించారు. సూర్యారావుతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అయన కుమారుడు చంద్రప్రకాష్, భార్య రాజేశ్వరి, సోదరుడు నర్సింహా రావు,కోడలు స్వాతి కూతుర్లు, అల్లుళ్ళు ఆయా సంఘాల బాధ్యులు వెంకట్ రెడ్డి, డాక్టర్ ఎస్. రాంనర్సయ్యసురేష్, గోపాల్, ఇమ్మడి రాంబాబు, ఏ.మోహన్ రెడ్డి,చలువాది సత్యనారాయణ, కుమారస్వామి ఎం.రమేష్, రఘుపతి,చిత్రపు పురుషోత్తం రావు,బి. వెంకన్న,బంధువులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులపై దాడి విలువల పతనానికి నిదర్శనం

### టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయులపై అకారణంగా జరుగుతున్న దాడులు సమాజంలో విలువల పతనానికి నిదర్శనమని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడికి మధ్యాహ్న భోజన సమయంలో బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకమైనదని అన్నారు. నేటి సమాజంలో విలువలు నానాటికి దిగజారిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయులపై దాడి చేయడం వల్ల విద్యార్థుల ముందు ఉపాధ్యాయులకు విలువ లేకుండా పోతుందని వారు చెప్పే మాటలు విద్యార్థులు పట్టించుకోరని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ బద్రు, పి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, జి పవన్‌రాజ్, శ్రీదేవి, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాల్గొన్నారు.



## పెంకు కార్మికుల మెరుగైన వేతనానికై పోరాడుదాం..

నవతెలంగాణ-మహబూబాద్

పెంకు కార్మికుల వేతనం ఒప్పందానికై యజమానులు అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ.... తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమ్మె నోటీసును ఈనెల పదవ తారీఖున యజమానులకు ఇవ్వడం జరిగింది. అయినా పెంకు పరిశ్రమ యజమానులు కార్మికుల వేతన ఒప్పందంకై ముందుకు రానందున ఈ సమ్మె నోటీసు కాఫీని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కి, ఏసీఎల్‌కి, ఏఎల్ఓకు, ఆర్డీఓకు నోటీస్ ఇచ్చినట్లు తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కె మదర్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదార్, మాట్లాడారు. 2024 డిసెంబర్ 31తో కార్మికుల వేతన ఒప్పందం ముగిసింది అన్నారు 2025 జనవరి 1 నుండి పెంకుల నూతన వేతన ఒప్పందం జరగాల్సి ఉంది ఉన్నారు. యజమానులతో ఐదు దఫాలుగా యూనియన్ చర్చలు జరిపింది. అయినా పెంకు పరిశ్రమ యజమానులు కార్మికుల వేతన ఒప్పందానికై సరైన రీతిలో స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో యజమానులకు యూనియన్ సమ్మె నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి లింగ్య, నాయకులు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## హమాలీ కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఆల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

హమాలీలకు కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆలీ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్లో హమాలి కూలీల సమావేశం బత్తుల వెంకన్న కాంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ మిల్లులో, ఏసీ గోడౌన్లో వ్యవసాయ మార్కెట్లో హమాలీలుగా, కూలీలుగా అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నా పూటగడవన పరిస్థితి నెలకొందని అన్నారు. బాధ్యత ప్రభుత్వ తీసుకోవాలి వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్డు ఇచ్చి దాని ద్వారా వారికి లబ్ధి కల్పించే విధంగా చూడాలని కోరారు. 50ఏండ్లు దాటిన ప్రతి హమాలీకి రూ.6000 పింఛన్ సౌకర్యం కల్పించాలని, వ్యక్తిగత బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంల రవి హేమ నాగమ్మ లచ్చు హరి సునీత సుశీల మంగమ్మ లాలు లక్ష్మణ్ కోటి సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పలు సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం హెచ్ఎం శారదా దేవి మాట్లాడారు.

## పీఎంశ్రీ సర్వ శిక్ష అభియాన్ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**నవతెలంగాణ-భూపాలపల్లి**

పీఎంశ్రీ, సర్వ శిక్షా అభియాన్ పనులను మార్చి 20వ తేది వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టిజి డబ్ల్యూ ఈ ఐడిసి ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో విద్యా, టిజి టిజిడబ్ల్యూఈ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో నిధులు మంజూరు, చేపట్టాల్సిన. పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోపిఎం శ్రీ 8 పాఠశాలలకు, సర్వ శిక్షా అభియాన్ 5 పాఠశాలలకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అట్టి నిధులతో సైన్స్, కంప్యూటర్ ల్యాబ్స్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 20వ తేది వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఎంఈఓలు నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, టిజిడబ్ల్యూ ఈ ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**నవతెలంగాణ - ములుగు**

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్‌పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్‌లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావుతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్‌పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలన్నారు. కాపీయింగ్‌కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండొద్దని తెలిపారు. విద్యార్థులకు అవసరమై అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులు నడపాలని అన్నారు. అనంతరం ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై వివరించారు. క్రమబద్ధీకరణకు మార్చి 31 వరకు అవకాశం ఉందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. ఇంటర్ పరీక్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగవద్దని తెలిపారు. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

ఇంటర్ మీడియట్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్ పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు, ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ, ఇంటర్, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, మున్సిపల్, ఆర్టీసీ, వైద్య, శాఖల అధికారులతో సమావేశమై ఆయన మాట్లాడారు. ఈ నెల 5వ తేదీ నుండి 22వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 34 కళాశాలల నుండి మొదటి, రెండవ, వృత్తి విద్యా కోర్స్ అభ్యర్థులు మొత్తం 3720 మంది పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని ఆదేశించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయించాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవల కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ దర ఖాస్తుల విచారణ పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, డీపీఓ నారాయణరావు, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్చూర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్టీసీ డీఎం ఇందు, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు,

## ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల(బాలురు)లో శుక్రవారం ఉపాధ్యాయుడు పూజారి సుదయ్య పదవీ విరమణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్ నేత పాల్గొన్నారు. సుదయ్య సేవలను వివరించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్కటి శరత్, కురసం అనిల్, తిరుపతి, రాజ కుమార్, సునీత, రామ్మూర్తి, రషీదా బేగం, సరావత్ సుల్తానా, గౌరవేణి మల్లేశం, అన్వర్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి


**కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి నాగేంద్రబాబు**

**నవతెలంగాణ-మంగపేట**

బీసీల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ ను కేటాయించాలని ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి కర్రీ నాగేంద్రబాబు కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పైడాకుల అశోక్ కుటుంబం 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరాయంగా పనిచేస్తోందన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ల కోటా లో ప్రస్తుత ఎమ్మెల్యే సంఖ్య ఆధారంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఒక స్థానం ఇవ్వాల్సి ఉందన్నారు. 1952 నుండి ములుగు నియోజకవర్గంలో ఎవరికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వలేదని, ఈసారి బీసీల కోసం తాపత్రయ పడే పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు. ఆయన వెంట నియోజకవర్గ కో కోఆర్డినేటర్ ఉబ్బని శ్రీహరి, జిల్లా కో కోఆర్డినేటర్ సునార్కని సంబశివారావ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సంతోష్, హరీష్, గందర్ల నర్సింహారావు, రాజశేఖర్, సందీప్, రాజేందర్, రాజ్‌కుమార్, అరవింద్, మోహన్‌రావ్, శరత్‌బాబు, సురేష్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## పేదల బియ్యం పక్కదారి !

- డీలర్లు , వినియోగదారుల వద్ద కొనుగోలు
- బడా వ్యాపారులకు విక్రయం
- పట్టించుకోని అధికారులు




**నవతెలంగాణ-చిట్యాల**

ప్రభుత్వం నిరుపేదలకు రూపాయికే రేషన్ బియ్యాన్ని అందిస్తూ నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తోంది. కానీ, కొందరి దళారుల వల్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. రేషన్ బియ్యం డీలర్లు, దళారులు లక్షలు గడిస్తున్నారు. ఇందుకు చిట్యాల మండలంలో జోరుగా నడుస్తున్న రేషన్ బియ్యం దందానే నిదర్శనం. దీనిపై నిఘా ఉంచాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు మామూల్లో మత్తులో తూలుతున్నారనే విమర్శలు వెల్లు వెత్తున్నాయి.

చిట్యాల మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 26 రేషన్ షాపులు ఉన్నాయి. మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ నుండి ప్రతి నెల 17 వందల17 క్వింటాల రేషన్ బియ్యం డీలర్ల వద్దకు వెళతాయి. డీలర్లు వినియోదారులకు పంచే క్రమంలో వినియోగదారుల వద్ద తంబ్ వేయించుకొని రేషన్ బియ్యాన్ని తమ వద్దే ఉంచుకొని కిలోకి రూ.10కి డీలర్లే కొనుగోలు చేస్తున్నారు. అనంతరం రేషన్ బియ్యం దందా వ్యాపారాలుకు నేరుగా 16 రూపాయలకు విక్రయిస్తున్నారు. సుమారు 23 డీలర్ షాపుల్లో ఈ దందా కొనసాగుతున్నట్టు తెలిసింది. డీలర్ల వద్ద కొన్న బియ్యాన్ని భూపాలపల్లి జిల్లా, వరంగల్ జిల్లాలోని బడా మిల్లర్ల వద్దకు చేరవేస్తూ వాటినే మళ్లీ ప్రభుత్వానికి 26 నుంచి 28 రూపాయలకు అమ్ముతున్నారనే ఆరోపణలున్నాయి. ఇలా పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ లక్ష్యలు గడిస్తున్నా సంబంధిత అధికారులు పట్టనట్టు వ్యవహరించడం గమనార్హం. ఇప్పటికైనా నిఘా ఏర్పాటు చేసి రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి కన్నయ్య లాల్




**నవతెలంగాణ - ములుగు**

మార్చి 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి కన్నయ్య లాల్ కోరారు. శుక్రవారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం శుక్రవారం ములుగు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కన్నయ్య లాల్ హాజరై మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గం అని తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీ పడదగు కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కోర్టులలో పెండింగ్ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకోవాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ-లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిసిపి ఈ కిషోర్‌కుమార్, ములుగు డీఎస్పి ఎన్ రవీందర్, ములుగు సిఐ వి శంకర్, వెంకటాపూర్ సీఐ బండారి కుమార్, ఎక్సైజ్ ఎస్సై పి లింగయ్యగౌడ్, పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ ప్రారంభం



**నవతెలంగాణ-మహదేవపూర్**

మండలంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం మండల కమిటీ సభ్యురాలు అయిషా సన ఆధ్వర్యంలోఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. మండలం నుంచి 10మంది ప్రతిభావంతులను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని టాలెంట్ టెస్ట్‌ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం అన్నారు. అలాగే విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ కృషి చేస్తున్నదని అన్నారు.

## పదవీ విరమణ కార్మికులకు ఘన సన్మానం





**నవతెలంగాణ-కోల్‌బెల్ట్**

భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి-3 యూజీలో 60 సంవత్సరాలుగా సింగరేణిలో పనిచేసి శుక్రవారం పదవీ విరమణ పొందిన టి భాస్కర్, హాలర్ ఆపరేటర్ ఎండి యూసుఫ్‌ను ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేందర్, ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్ ఘనంగా సన్మానించారు. ఆర్గనైజర్ జగత్ రావు, సలహాదారు శ్రీనివాస్, వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, హరీష్, రాజు నాయక్, టెంపుల్ కమిటీ చైర్మన్ జనగా రావుశంకర్, టింబర్ మెన్ లింగయ్య, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. అలాగే కేటికే5 ఇంక్లైన్ గని ఆవరణలో తుమ్మ టి రఘోత్తం రెడ్డి ఫ్యాన్ ఆపరేటర్ గా పనిచేస్తూ సింగరేణిలో 61 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి సన్మానించారు. బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా మాట్లాడుతూ.. వారి శేష జీవితం సుఖశాంతులతో గడపాలని కోరారు. ఎస్ సత్తి, యు. కుమారస్వామి, కే తిరుపతిరెడ్డి, టి రమేష్, బి శ్రీనివాస్, ఎండీ హసన్, ఎండీ సర్వర్ మియా, పి. శ్రీనివాస్, జగన్, రాజేష్, దినేష్ ,అంజి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎన్ఆర్ఐల సాయం

**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన దాకూరి కృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శుక్రవారం అయనకు ఓ ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని కర్కపల్లి మాజీ సర్పంచులు పెంచాల సౌమ్య రవీందర్ దంపతుల కుమారుడు చరణ్ రాజ్, కుమార్తె తేజ్ ఎన్నారైలు సొంత గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి వైద్య ఖర్చులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎన్నారైల తల్లిదండ్రులు పెంచాల రవీందర్ సౌమ్యలు శుక్రవారం బాధితుడు కృష్ణారెడ్డి కుటుంబానికి అందించారు.

## ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని రంగారావుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఆయనను తెలంగాణ తొలి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పరామ ర్శించారు. కిడ్నీ సమస్యతో కుమారస్వామి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో సిరికొండ మధుసూదనాచారి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి కుమారస్వామి పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి కుమారస్వామికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం

**నవతెలంగాణ-గణపురం**

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వరోజు శుక్రవారం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి కల్యాణం గురువారం గణపేశ్వరునికి మహా అన్నపూజ అనంతరం ఊరేగింపు నిర్వహించారు. భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకున్నారు.

## బీఆర్ఎస్ ఆర్థిక సహాయం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలోని ముద్దులగూడెం గ్రామంలో మాడే నరసయ్య చిన్న కుమారుడు జగ్గారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. శుక్రవారం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గజ్జి ఎలేందర్ ఆధ్వర్యంలో జగ్గారావు కుటుంబానికి రూ.12,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. జగ్గారావు మృతి విషాదకరమని ఎలేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాంచందర్, సీనియర్ మహిళా నాయకురాలు విజయక్క, సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఎన్ఎం సురేఖ మృతి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలో పసర గ్రామానికి చెందిన ఏఎన్ఎంగా పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సురేఖ శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. చాలా సంవత్సరాలుగా మండల ప్రజలకు ఆమె సుపరిచితురాలు. వృత్తిరీత్యా ఎందరో అభిమానాన్ని చూరగొన్న సురేఖ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి సురేఖ ఘన నివాళులు అర్పించారు. సీపీఐ(ఎం) నాయకులు హాజరై సురేఖ సేవలు మరువలేనివని అన్నారు. సురేఖ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ కోరారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు










### అంబటిపెల్లి పాఠశాలలో....

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహదేవపూర్ మండలంలోని అంబటిపెల్లి పాఠశాలలో శుక్రవారం సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ మేళా నిర్వహించారు. విద్యార్థులు సైన్సు కృత్యాలు ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు కోటగిరి వెంకట రాజం, ప్రాథమిక పాఠశాల చల్ల మొండయ్య, సైన్స్ టీచర్ దయానంద స్వామి, రంగారావు శోభారాణి, కుసుమకుమారి, అన్వర్ బాషా పాల్గొన్నారు.

### జెడ్పిహెచ్ఎస్(గర్ల్స్)లో..

జెడ్పిహెచ్ఎస్ (బాలికలు)లో డాక్టర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ప్రయోగాల నిర్వహణ, విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణల ప్రదర్శనలు ప్రదర్శించారు. ఎంఈఓ ప్రకాష్ బాబు పాల్గొని మాట్లాడారు. సైన్సులో వివిధ రకాల అంశాలు అభ్యసించి శాస్త్రీయతను పెంపొందించుకోవాలని, శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సరిత పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో శాస్త సాంకేతిక పరిజ్ఞానం లేకుండా మన జీతాలు ఊహించలేమని అన్నారు. దేశంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం మూఢనమ్మకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం తద్వారా సైన్స్ ప్రాముఖ్యత తెలియజేయాలన్నారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి శ్రీనివాస్, వేముల రమేష్, డాక్టర్ పి రాజు, శాఖమూరి రవీందర్, డాక్టర్ ఈ, మాధవి, డాక్టర్ టి రజిత, సిహెచ్ రాజేందర్, జి రమేష్ పాల్గొన్నారు

### తాడిచెర్ల హైస్కూల్‌లో.,..

**మల్హర్‌రావు :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ క్విజ్, వ్యాస రచన పోటీలు, సైన్స్, టెక్నాలజీ అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన 20మంది విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి అందజేశారు. ఉపాధ్యాయులు వి.కుమారస్వామి, కె శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, జయభాస్కర్, జగన్ నాయక్, శివలింగం, స్వర్ణలత, పూర్ణచందర్, సరస్వతి, శ్రీధర్, రాజేందర్, మహేష్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

**భూపాలపల్లి టౌన్ :** మానవ మనుగడకు సైన్స్ మూలా ధారం అని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.రుక్సానా మొహమ్మద్ తెలియజేశారు. శుక్రవారం జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ శాఖా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రిన్సిపాల్ హాజరై మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో విస్తరిస్తున్న పెనుమార్పులకు శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి ప్రధాన కారణమని అన్నారు. అలాంటి సైన్సును సానుకూల పద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా మానవాళి అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు, దేవేందర్, సమీరా ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ చైతన్య కళాశాలలో..

**భూపాలపల్లి టౌన్ :** నేటి సమాజంలోని ప్రతి అంశం సైన్స్ పై ముడిపడి ఉందని శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ చీరాల అనిల్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే మొత్తం 84 సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అనిల్ సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవిత పాల్గొని విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లను పరిశీలించారు. ఉత్తమ ప్రదర్శనలకు ప్రశంస పత్రాలు అందజేశారు. శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజిఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివకోటేశ్వరరావు ,డీన్ స్వామి, ఉపాధ్యాయులు గణపతి, భాస్కర్, సమ్మయ్య, మహే ష్, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

**మంగపేట :** మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల తో పాటు మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాలలో సైన్స్ డే సంబరాలను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంకేతిక నమూనాలను ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో వేడుకలను ఎంఈఓ పి మేనక ప్రారంభించారు. రాజుపేట జెడ్పీ పాఠశాలలో ఏపీపీసి చైర్‌పర్సన్ ఎర్రం సుమతి హాజరై సైన్స్ కార్యమం ప్రారంభించారు. సివి రామన్ ఛాయాచిత్రానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని రాజుపేట పాఠశాల విద్యార్థులు సివి రామన్ హామీ జహం గీర్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రపుల్ల చంద్రరాయి శ్రీనివాస రామానుజన్, సత్యేంద్రనాథ్ బోస్ ఏపీజే అబ్దుల్ కలాం విక్రమ్ సారాభాయ్, కల్పనా చావ్లా వంటి సుమారు 17 మంది శాస్త్రవేత్తల వేషాలను ధరించి ఆకట్టుకున్నారు. అలాగే జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎంఈఓ మేనక, చైర్పర్సన్ సుమతి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని నూతన ఆవిష్కరణలతో దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. మంగపేట పాఠశాల ఉపాధ్యాయులు, రాజుపేట పాఠశాల ఉపాధ్యాయులు బానోతు బాలాజీ, నాగమణి జిఎస్ఎన్ ప్రసాద్, జమున, పావని, నారాయణ, గణేష్ రాజ్యలక్ష్మి రామారావు, గడ్డం శ్రీనివాస్, పద్మ ప్రవీణ్ గుండారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




### ఎంజీఎం హైస్కూల్‌లో...

**నవతెలంగాణ-గణపురం**

చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో సైన్స్ ఫెయిర్ నిర్వహించింది. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఎగ్జిబిట్‌తో సహా నూతన పోకడలు కలిగిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు,వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సృష్టించి గొప్ప శాస్త్రవే త్తలు కావాలని ఆకాంక్షించారు. సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని తెలిపారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్, రజని, కావ్య, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

## 'న్యూ కేంబ్రిడ్జి'లో ఘనంగా గ్రాడ్యుయేట్ డే

**నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)**

నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని న్యూ కేంబ్రిడ్జి హై స్కూల్ లో గ్రాడ్యు యేట్ డే, అన్యూవల్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, విద్యా సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం గ్రాడ్యుయేట్లుగా ప్రమోట్ అయిన ఎల్కేజీ,యూకేజీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.కరస్పాండెంట్ అన్నమనేని సాయి వాణి, ప్రిన్సిపాల్ అన్నమనేని ప ధ్విధర్ రావు, ట్రెస్మా జిల్లా సెక్రెటరీ సంపత్ రావు, న్యూకేంబ్రిడ్జి వ్యవస్థాపకులు తాటి శ్రీనివాస్, ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్‌యాదవ్, మహేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పనిచేయని పల్లె దావఖానాలు

**సీపీఐ(ఎంఎల్) లిబరేషన్**

**నవతెలంగాణ-టేకుమట్ల**

టేకుమట్ల మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె దావఖానాలు పనిచేయడం లేదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని పల్లె దావఖాన భవనాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. సుమారు రూ.20 లక్షలు మంజూరు చేసినా, టేకుమట్ల మండల కేంద్రం, గరిమిల్లపల్లి, వెలిశాల గ్రామాల్లో భవన పనులు పూర్తైనా నేటికీ ప్రారంభించలేదన్నారు. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టేకుమట్ల గ్రామపంచాయతీలోని ఒక గదిలో తాత్కాలిక సేవలు అందించడంతో అవస్థలు పడుతున్నారని అన్నారు. పాలకులు , అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులను చెల్లించి, పల్లె దావఖానాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com


## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**నవతెలంగాణ-కాశిబుగ్గ**




ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి, నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంసీపీఐ (యు) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖిలా వరంగల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎంసీపీఐ (యు) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్‌లు మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15నెలలు పూర్తికావస్తున్న హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికీ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతో ప్రజా సమస్యలను విస్మరించడం సరికాదన్నారు. వరంగల్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి స్లమ్ ఏరియాలను, పేదల కాలనీలను అభివృద్ధి చేయాలన్నారు. పేదల ఇండ్లను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నలివెల రవి, అప్పనపురి నర్సయ్య, చంద రాజు, ప్రభాకర్, రాజేందర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య

**నవతెలంగాణ-పర్వతగిరి**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసయ్య పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను ఆర్థికంగా, రాజకీయంగా, విద్య పరంగా చైతన్యం చేస్తూనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సమస్యల పరిష్కారం కోసం అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో ఆత్మగౌరవ ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాల వైపు నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్, జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, పాల్గొని మాట్లాడారు.



**మండల కార్యవర్గం ఎన్నిక**

తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి మండల అధ్యక్షులుగా సిరిపురం కుమారస్వామి (బూరుగుమల్ల) ప్రధాన కార్యదర్శులుగా అరిగెల రామకష్ణ(ఏనుగల్లు), తాళ్ల రమేష్ (చింత నెక్కొండ), చిన్నపాక శ్రీకాంత్( కల్లెడ), కార్యదర్శిగా నాగుల కుమార్ (పర్వతగిరి), ఉపాధ్యక్షులుగా వల్లందాసు రాజు(వడ్లకొండ), రాపాక ప్రభాకర్ (సోమవారం), గడ్డం ఉదయ్(దౌలత్‌నగర్), కార్యవర్గ సభ్యులుగా బొక్కల ప్రభాకర్ (కొంకపాక), మాసాని సునీల్, మాసాని ప్రవీణ్(ఏనుగల్లు), జేరుపోతుల కుమారస్వామి (అనంతారం), బాధ నర్సింగరావు (గోపనపల్లి), సలహాదారులుగా కట్ట వీరభద్రయ్య (ఏబి తండ), దబ్బేట నరసయ్య (చింత నెక్కొండ), బట్టు చక్రు నాయక్ (రావూరు), దొమ్మటి వీరస్వామిగౌడ్(కల్లెడ), ఏ.దర్గా స్వామి (పర్వతగిరి) ఎన్నికయ్యారు.

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు, కార్యదర్శి నియామకం

**నవతెలంగాణ-చెన్నారావుపేట**





హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ (టు సర్వ్ ద సొసైటీ) ఉపాధ్యక్షులుగా పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస కర్ణాకర్ నియమితులయ్యారు. గతంలో కార్యవర్గ సభ్యునిగా, సంయుక్త కార్యదర్శిగా, ప్రచార కార్యదర్శిగా వివిధ హోదాల్లో పని చేసిన ననుమాస కర్ణాకర్‌ను ఫౌండేషన్‌కు ఉపాధ్యక్షులుగా, చెన్నారావుపేట గ్రామానికి చెందిన దొంతి సంతోష్‌గౌడ్‌ను ఫౌండేషన్ కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షులు వేములపల్లి రాజు తెలిపారు. శుక్రవారం చెన్నారావుపేటలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పాత ముగ్దుంపురం గ్రామ ఉప సర్పంచ్‌గా గతంలో పని చేసిన కర్ణాకర్ ఒకవైపు క్రియాశీలక రాజకీయాల్లో పని చేస్తూనే, మరోవైపు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. అందుకుగాను ననుమాస కరుణాకర్‌ను హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ కు ఉపాధ్యక్షునిగా నియమించినట్లు వెల్లడించారు. అదే క్రమంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా, అడ్తి వ్యాపారిగా సుపరిచితుడైన దొంతి సంతోష్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వివిధ కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే దొంతి సంతోష్‌ను కార్యదర్శిగా నియమించి కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కుమార్, కోశాధికారి నూనె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి సంకటి రాజేంద్రప్రసాద్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, కుండె మల్లయ్య, గొడిశాల మల్లయ్య, కార్యవర్గ సభ్యులు బొనగాల శ్రీనివాస్, పోతు అశోక్, తాళ్లపల్లి రమేష్ పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : డీఐఈఓ

**నవతెలంగాణ-వరంగల్**




వరంగల్ జిల్లావ్యాప్తంగా ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని, పరీక్షలు పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రాల సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్‌సుమన్ అన్నారు. శుక్రవారం లాల్‌బహదూర్ జూనియర్ కళాశాలలో మార్చి 5నుంచి నిర్వహించబోయే ఇంటర్ వార్షిక పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. పరీక్షా నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తూ, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన త్వరలో నిర్వ హించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు మార్చి 5నుండి ప్రథమ సం. 6 నుండి ద్వితీయ సం. పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 26మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వార్షిక పరీక్షలకుగాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈసీ సభ్యులు మాధవ రావు, విజయ నిర్మల, జిల్లా ప్రశ్నాపత్రాల ఇంచార్జ్ అశోక్‌రావు, సంపత్ కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, రఫీ, సందీప్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవు

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**నవతెలంగాణ-వరంగల్**



నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాల యంలో రెవెన్యూ వసూళ్ల పురోగతిపై ఆర్ ఐలతో జరిగిన సమావేశంలో కమి షనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమి షనర్ ఇప్పటి వరకూ జరిపిన వసూళ్ల పురోగతిని ఆర్‌ఐలవారిగా రివ్యూ నిర్వహించి మాట్లాడారు. ఇటీవల సీడీ ఎంఏ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి వార్డు ఆఫీసర్ నుండి అదనపు కమిషనర్ వరకు సూచించిన లక్ష్యాలను చేరుకోకపోతే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. వసూళ్ల తీరును తేలికగా తీసు కుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆర్‌ఐలు సంబంధిత బిల్ కలెక్టర్‌లు ప్రతి రోజూ 300గృహాలను సందర్శించాలని, ఆర్‌ఐలకు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం లక్ష్యంపై దష్టి సారించి వసూళ్లు జరపాలని ఆదేశించారు. రెడ్ నోటీసులు జారీ చేసినా పన్నులు చెల్లించని యాజమాన్యాల ప్రాపర్టీ సీజ్ చేయాలని అన్నారు. అతి తక్కువ మొత్తం లో వసూళ్లు జరుపుతున్న బిల్ కలెక్టర్‌లు ఆర్‌ఐలపై రెవెన్యూ ఆఫీసర్‌లు ప్రత్యేక దృష్టి సారించి అందుకు గల కారణాలు విశ్లేషించి వసూళ్లలో పురోగతి సాధించేలా చూడాలన్నారు. పన్ను చెల్లింపు దారులకు టాక్స్ చెల్లించేలా బల్క్ మెసేజ్ లు పంపించాలని ఇందులో పేమెంట్ లింక్‌లు పంపి అట్టి లింక్ ఓపెన్ చేసి నట్లయితే చెల్లించాల్సిన పన్ను కనిపించే వెసులుబాటుతో పాటు ఈ లింక్ ద్వారా పన్ను చెల్లించే సౌకర్యం ఉండాలని అన్నారు. నగరవ్యాప్తంగా విస్తతంగా ప్రచారం కల్పించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం రూ.117.27 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ. 52.66 కోట్లు అనగా 45.25శాతం వసూళ్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, రాజేశ్వర్, ఆర్ఓ యూసు ఫోద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## - మతోన్మాద పార్టీలను దేశం నుండి తరిమికొట్టాలి

### ఓంకార్, బిఎన్ రెడ్డి ఆశయాల కోసం ఉద్యమించాలి

### - ఎంసీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు వెంకట్‌రెడ్డి

**నవతెలంగాణ-కాశిబుగ్గ**



తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఓంకార్, బి.ఎన్.రెడ్డి ఆశయ సాధన కోసం ఉద్యమించాలని ఎంసిపిఐ పొలిట్ బ్యూరో సభ్యుడు మ(రె)డ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ నగరంలోని వెంకట్రామ జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎంసిపిఐ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్‌రెడ్డి ముందుగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యుడు సంగతి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సభలో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అవినీతి అక్రమాలు మతోన్మాద చర్యలు పెరుగుతున్నాయని కుల మత ప్రాంత తెగల మధ్య చిచ్చు పెడుతూ దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్న మతోన్మాద పార్టీలను దేశం నుండి తరిమివేయాలన్నారు. ఫాసిస్ట్ ధోరణితో పరిపాలన కొనసాగిస్తున్నారని దేశంలో వీరి పాలనను తరిమి కొట్టాలంటే కమ్యూనిస్టులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని సూచించారు. అందుకు దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఓంకార్ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ ఎంసిపిఐ(యు) పార్టీ పేరు చెప్పుకుంటూ తోటి కమ్యూనిస్టు పార్టీ నాయకులపై అగౌరవంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు ఏఐసిటియు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సయ్య యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువుల విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి**

**నవతెలంగాణ -తాడ్వాయి**



ప్రభుత్వం నిర?యించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయాలు ఉండగా ఫర్టిలైజర్ షాప్ యజమానులు నిబంధనలు తొక్కిలో తొక్కి, అదే అధిక ధరలకు విక్రయిస్తున్నారని, వ్యవసాయ శాఖ కళ్ళు మూసుకొని ప్రవర్తిస్తుందని, వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటాపూర్ లోని "తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం" (ఫర్టిలైజర్ షాపులో) ఒక బస్తా యూరియా రూ.266 అమ్మాల్సి ఉండగా, బస్తా యూరియాకు రూ. నుండి రూ 35 రూపాయల వరకు రైతుల వద్ద నుంచి అధిక వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు చాలా తెలివిగా బిల్లు రూ. 266 రాసిస్తూ, డబ్బులు మాత్రం 300 రూపాయలు తీసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అధిక ధరలకు ఎరువులు అమ్మిన దుకాణ దారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రైతుల ఆధ్వర్యంలో ఉద్యమం ఉధ తం చేస్తామని డిమాండ్ చేశారు.



# ఆర్థిక నేరాల్లో దర్యాప్తును ముమ్మరం చేయాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

**నవతెలంగాణ-ములుగు**

ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి జిల్లా అధికారులను ఆదేశించారు.



ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు, వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 12నుండి 16 మధ్య జరిగిన మినీ మేడారం జాతర సందర్భంగా బందోబస్తును విజయవంతం చేసిన ప్రతి అధికారికి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలకు తావు లేకుండా విధులు నిర్వహించిన సిసిఎస్ సిబ్బందిని, అధికారులను అభినందించారు. ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని మండలాలలోని శివాలయాల వద్ద ఏర్పాటుచేసిన బందోబస్తులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా బందోబస్తు నిర్వహించిన ప్రతి అధికారికి అభినందనలు తెలిపారు.ఈ నెల 27న జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి సిబ్బందిని కూడా అభినందించారు.

# దళిత కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించేదెప్పుడో..!

**బిల్లుల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూపులు**

**కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా ప్రదక్షిణలు**

**ఆర్థికంగా చితికిపోతున్న దళిత కాంట్రాక్టర్లు**

**నవతెలంగాణ వరంగల్**





వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం వంటి అభివృద్ధి పనులను దళిత కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లుల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూపులు తప్పటం లేదని దళిత కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనుల ప్రారంభం నుండి అయిపోయే వరకు ఏఈ నుంచి కమిషనర్ వరకు ఫైలు వెళ్లడానికి నానా అవస్థలు పడాల్సిందే అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78ఏండ్లు అయినప్పటికీ దళితుల పట్ల వివక్షత పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే దళిత కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేసిన బిల్లులు ఇవ్వడం లేదని,వీరి తర్వాత పనులు పూర్తి చేసిన మిగతా కాంట్రాక్టర్లకు ముందుగా బిల్లులు చెల్లించడం చూస్తే దళిత కాంట్రాక్టర్లను సామాజికంగా ఆర్థికంగా మరింత వెనుకకు నెట్టేసే విధంగా కార్పొరేషన్ అధికారుల తీరు చూస్తే స్పష్టంగా కనబడుతుందని దళిత కాంట్రాక్టర్లలో గుసగుసలు వినబడుతున్నాయి. గత కమిషనర్లు దళిత కాంట్రాక్టర్ల పట్ల దయచూపి ఏదో విధంగా దళిత కాంట్రాక్టర్లను ఆర్థికంగా బలోపేతం చేయుటకు కొంతమేరకు ప్రయత్నం చేశారని, కానీ ప్రస్తుతం దళిత కాంట్రాక్టర్లపై బిల్లులు చెల్లించే విషయంలో చాలా వరకు వివక్షత చూపి బిల్లులు ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇది ఇలా ఉంటే దళిత కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసిన ఏండ్ల తరబడి బిల్లులు చెల్లించకపోయే సరికి దళిత కాంట్రాక్టర్లు మిత్తిలు కట్టలేక వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. పిల్లలకు వార్షిక పరీక్షలు నిర్వహించే సమయం అతి సమీపంలో ఉండడం వల్ల పాఠశాలల, కళాశాలల రుసుములు చెల్లించడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. కొంతమంది దళిత కాంట్రాక్టర్లకు సొంత ఇల్లు లేక కిరాయిలలో ఉన్న వారు కనీసం ఇంటికి కిరాయి కట్టలేని దుస్థితి ఉన్నదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు బిల్లులు రాకపోవడం వల్ల రోజు రోజు మిత్తి పెరిగిపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 59 ప్రకారం దళిత కాంట్రాక్టర్లు ఆర్థికంగా వెనుకబడి ఉంటారని వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని ఉన్నప్పటికీ సంబంధించిన ఉన్నత అధికారులు కనీసం దళిత కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.కాళ్ల అరిగేలా కార్యాలయం చుట్టూ పలుమార్లు ప్రదక్షిణలు చేసిన బిల్లులు మాత్రం చెల్లించడం లేదని, ఈ విషయమై సంబంధించిన బల్దియా ఉన్నతాధికారికి పలుమార్లు విన్నవించిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని దళిత కాంట్రాక్టర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి దళిత కాంట్రాక్టర్లపై దయచూపి పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించి ఆర్థికంగా బలోపేతం చేయాలని దళిత కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నవ తెలంగాణ మహబూబాబాద్**

శ్రీ చైతన్య టెక్నో స్కూల్, విద్యార్థిని విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లతో తమలో ఉన్న శాస్త్రీయ దక్పథాన్ని వారి వారి ప్రాజెక్టుల ద్వారా తెలియజేశారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి శీలం వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ చిన్నతనం నుండి శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకొని అందరు శాస్త్రవేత్తలు లాగానే విద్యార్థిని విద్యార్థులు కూడా కష్టపడి దేశ శ్రేయస్సు కోసం మానవాళి మనుగడ కోసం పని చేయాలని ఆ దిశలో ముందడుగు వేయాలని సూచించారు. సర్ సివి రామన్ భారతదేశ అత్యున్నత శాస్త్రవేత్తలలో ప్రథమగ్రగన్యుడని, భారతదేశంలో మొదటిసారి సైన్స్ విభాగంలో నోబెల్ బహుమతి పొందిన దేశం కీర్తించబడిన శాస్త్రవేత్త అని, ఆయన జీవితాన్ని విద్యార్థి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఇప్పటినుండి దేశ భవిష్యత్తు కోసం పని చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు సజనాత్మకతతో తయారు చేయబడిన తమతమ సైన్స్ ప్రాజెక్టను ఎంఈఓకి వివరించి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు 150 ప్రాజెక్టులకు పైగా తిలకించి ఆయన అందరిని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మధు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖ అభివద్దిలో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లల్లో సజనాత్మకతను శాస్త్రీయ వైఖరిని, శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించే విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య మేడం , డీజీఎం చేతన్ , కోఆర్డినేటర్ కస్తూరావు, డీన్ నరేష్, సీ ఇన్చార్జి బి లక్ష్మీనారాయణ ప్రైమరీ చార్జెస్ సుస్మిత, ఇర్షాద్, పిఈటి యాకన్న , ఏవో సుధాకర్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

**పెద్దవంగర :** ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని వికసింపజేయాలని కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ మాలతి, తొర్రూర్ మెడికల్ ఆఫీసర్ నందా దేవి, పల్లె సజన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుభాష్ చంద్ర అన్నారు. సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,



ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. దేశాభివద్ధి, మానవ నాగరికత వికాసంలో సైన్స్ పాత్ర ఎంతో కీలకమన్నారు.విద్య వైద్య రంగాలు, వ్యవసాయ-పారిశ్రామిక రంగాలలో సైన్స్ వల్ల అద్భుత పురోగతి సాధించామన్నారు. సైన్స్ను అర్థం చేసుకుని శాస్త్రీయ అవగాహనతో జీవించడం పౌరుడి ప్రాథమిక విధి అని అన్నారు. గ్రామీణ స్థాయి నుండే నూతన ఆవిష్కరణలు రూపొందించబడాలని ఆకాంక్షించారు. మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో సిరి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజలింగం, తఖీ పాషా, గౌరీ శంకర్, రమేష్, శ్రీధర్, ముఖేష్, అంజయ్య, సదయ్య, సారయ్య, సత్యం, ప్రభాకర్, కరుణ, సువర్ణ, హైమ, విద్యార్థులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం,ఐక్యూఏసి, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సంయుక్తంగా శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వీరన్న నాయక్, అధ్యాపక బందం శాంతి కుమార్, పార్వతి, టి. వెంకన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్యా లూనావత్, శారద, అంజుమ్ ఆరా, శ్రీనివాస్, సునీల్, కష్ణవేణి, రాధిక, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల తొర్రూర్లో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శుక్రవారం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింపజేసి , సైన్సు రంగోలి, ఉపన్యాసం, వ్యాసరచన, డ్రాయింగ్ మరియు క్విజ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని, చుట్టూ పరిసరాలను పరిశీలించి గుర్తించిన సమస్యలకు సులువైన పరిష్కారాలు కనుగొనాలని, గొప్ప గొప్ప శాస్త్రవేత్తల గురించి తెలుసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని తెలియజేశారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు యాకస్వామి, డి.చంద్రమౌళి, కే.జ్యోతి, పి. శ్రీనివాస్, ఏ.జ్యోతి, ఎం రేణుకా దేవి, టి. నిర్మల, ఎం. విజయ, ఉపాధ్యాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి, బ్రహ్మానందరెడ్డి, జిడ్డిలుగా అనిల్ కుమార్ రెడ్డి, సోమనాథరాజు, శంకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నెల్లికుదురు :** మండలంలోని ఎంపీ యూపీఎస్ నైనాల పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవి సంజీవరావు తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలు నమూనాలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య రాంబాబు రాజు యాకూబ్ రాకేష్ రాజన్న వివిధ పాఠశాల ఉపాధ్యాయులు లతోపాటు ఆఫీస్ సబార్డినేట్ సమీన్ పాల్గొన్నారు.

**కొత్తగూడ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలిక ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్డే నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు కొమ్మిడి రవీందర్రెడ్డి మాట్లాడారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 30వరకు సైన్స్ ఎగ్జిబిట్లు ప్రదర్శించారు. వ్యాసరచన వకత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు కే వీరస్వామి, బి నారాయణ, బి లలిత, ఎస్ అరుణ, వి సంధ్య, ఆదిలక్ష్మి, పి లక్ష్మయ్య పాల్గొన్నారు.

**బయ్యారం :** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో శు క్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి మాట్లాడుతూ..నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామని ఆయన తెలిపారు. క్విజ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు, ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.